

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 276 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 02, సెప్టెంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# పగస్తుల వ్యూహం ఫలిస్తుంది !



- కాళేశ్వరం ప్రాజెక్టు పై కాలమే నిర్ణయం చేస్తుంది
- ఉన్నపాటుగా కేసును సిబిఐకి అప్పగించారు
- మాజీ సీఎం కేసీఆర్ పై అంతర్గత కుట్రలు సాగుతున్నాయి
- ఎమ్మెల్సీ కవిత వాక్యాలు సరైనవి కావు పెద్దగా పట్టించుకోవాల్సిన పనిలేదు
- కేసును సిబిఐకి అప్పగించాలని రాహుల్ సూచించారా!క్యాబినెట్ ఆమోదించిందా
- కాళేశ్వరం ప్రాజెక్టును మూసేస్తారా కూల్చేస్తారా...
- కెసిఆర్ పై పగబడుతున్న మాజీలు, ఢిల్లీ నేతలు
- దేశవ్యాప్తంగా కేసీఆర్ తో ముఖాముఖి చర్చలో మాట్లాడే జ్ఞానం ఎవరికైనా ఉందా
- ఉద్యమ నేతను వెంటాడుతున్న గడ్డుకాలం
- బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతుందని అణిచివేతకు ఆత్రుత పడుతున్నారు

డాక్టర్ బరిగెల శివ






**డాక్టర్ బరిగెల శివ**

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయని డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు.మాజీ సీఎం కేసీఆర్ పై రాజకీయ శక్తులు అంతర్గత కుట్రలు పన్నుతున్నాయని బీఆర్ఎస్ శ్రేణులు పలు అనుమానాలను వ్యక్త పరుస్తున్నారన్నారు.తెలంగాలో బీఆర్ఎస్ పార్టీకి ఆదరణ పెరుగుతున్నందునే ఆ పార్టీ అధినేతపై కుట్రలు జరుగుతున్నాయని విశ్లేషించారు.తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా అన్ని పార్టీల నాయకులు తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ క్రియాశీలక పాత్ర విషయంపై తండోపతండాలుగా ప్రశంసించారన్నారు.రాజకీయం వేరు ఉద్యమం వేరు అనేది ఉద్యమ పార్టీలు ప్రభుత్వాలు ఏర్పాటు చేశాక ప్రజలకు అర్థమైపోయిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పై అప్పట్లో కఠినంగా వ్యవహరించిందని అకారణంగా జైలుకు పంపిందని భావించడమే కాకుండా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నేతలు పార్టీలో ఈముడలేక ఇతర పార్టీలకు వెళ్లారన్నారని అప్పటినుండే గులాబీ బాస్ పై మిగతా పార్టీ పగలు పెంచుకున్నాయన్నారు.ఏ పార్టీలోనైనా అంతర్గత కుట్రలు అంతర్గత రాజకీయాలు అంతర్గత వర్గ భేదాలు సర్వ సహజమని నేడు ప్రభుత్వంలో కొనసాగుతున్న కాంగ్రెస్ పార్టీలో విపరీతమైన అంతర్గత కుట్రలు లేకపోలేదన్నారు.కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిపై పలుమార్లు అనుచిత వాక్యాలు సంధించారన్నారు.అదే తరహాలో జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నేతలపై అనుచిత వాక్యాలు చేయడం - మిగతా 2లో..



## వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలి

- సీఎం రేవంత్ రెడ్డి
- వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి
- సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి
- 24ఐ7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి
- భారీ వర్షాలు, వరద సహాయం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం

3

## చెరువుల పునరుద్ధరణ వేగంగా జరగాలి

క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్

6

## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

- పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు
- మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు




3

## తియాన్‌జిన్ వేదికగా షాంఘై సహకార సదస్సు

పుతిన్ మోడీ పరస్పర ఆలింగనం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):**

చైనాలోని తియాన్‌జిన్ వేదికగా షాంఘై సహకార సంస్థ 25వ శిఖరాగ్ర సదస్సు సోమవారం అధికారికంగా ప్రారంభమైంది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సహా వివిధ దేశాధినేతలు హాజరయ్యారు. ఈసందర్భంగా సదస్సుప్రారంభ సమయంలో పుతిన్‌ను ప్రధాని మోదీ ఆత్మీయంగా పలకించారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి ఆలింగనం చేసుకున్నారు. ఆ చిత్రాలను మోదీతన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. పుతిన్‌ను కలవడం ఎల్లప్పుడూ ఆనందంగా ఉంటుందని రాసుకొచ్చారు. ఇక, జిన్‌పింగ్, పుతిన్ తో సంభాషించిన చిత్రాలను కూడా పంచుకున్నారు. 'తియాన్‌జిన్‌లో చర్చలు కొనసాగుతున్నాయి' అని పేర్కొన్నారు. షాంఘై శిఖరాగ్ర సదస్సును చైనా అధ్యక్షుడు ప్రారంభించారు. ఆ తర్వాత ప్రధాని మోదీ కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సదస్సు అనుబంధంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మోదీ ద్వైపాక్షికంగా సమావేశం కానున్నారు. రష్యా చమురు కొనుగోలు నేపథ్యంలో భారత్‌పై ట్రంప్ అదనపు సుంకాలు, ఉక్రెయిన్‌పై మాస్కో యుద్ధం వంటి పరిణామాల వేళ వీరి భేటీపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. టారిఫ్‌ల అంశంపై వీరిద్దరూ చర్చించుకునే అవకాశం ఉంది. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై సుంకాలను అమెరికా 50శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. ఆగస్టు 27 నుంచి ఈ టారిఫ్‌లు అమల్లోకి వచ్చాయి. భారత్‌కు చమురును విక్రయించిన సొమ్ముతో రష్యా యుద్ధం కొనసాగిస్తోందని, దీన్ని ఆపాలని ట్రంప్ ఆరోపించారు. దీన్ని భారత్ ఎప్పటికప్పుడు తోసిపుచ్చుతూనే ఉంది.





## ఆడబిడ్డల పోరు గడ్డ..

- వరంగల్లో తొలి బతుకమ్మ వేడుకలు స్వాగతనీయం
- రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హజారే మంగమ్మ వంటి ధీనవనితలొచ్చిన నేల ఓరుగల్లు
- నేను, మంత్రి సీతక్క, టూరిజం ఎండీ క్రాంతి ముగ్గురం మహిళమే
- వరంగల్‌లో టూరిజం శాఖ తొలి బతుకమ్మ వేడుకను విజయవంతం చేస్తాం
- పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

2

## కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత

- సిబిఐ విచారణకు బిజెపి ముందునుంచే డిమాండ్
- ఆలస్యంగా అయినా స్పందించిన ప్రభుత్వం
- కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య
- 22 నెలల పాటు నిర్లక్ష్యం చేశారన్న లక్ష్మణ్

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పగస్తుల "వ్యూహం" ఫలిస్తుంది

మొదటి పేజీ తరువాయి

సంచలనంగా మారినప్పటికీ ప్రస్తుతం ఉన్న సమయంలో అలా మాట్లాడాల్సింది కాదని బీఆర్ఎస్ శ్రేణులు హితవు పలుకుతున్నారు.కవిత స్పందించిన తీరును ఎవరు పెద్దగా సీరియస్గా తీసుకోవాల్సిన పనిలేదని తెలంగాణ ప్రజలతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు సూచిస్తున్నారన్నారు.ఇకపోతే తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో అత్యంత ప్రాముఖ్యమైన అంశంగా పరిగణలోనికి తీసుకొని సుదీర్ఘమైన చర్చ కొనసాగించిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పై నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఆధారంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్రపోజల్స్, నిర్మాణం పూర్తి ఆధారాలను బుక్లెట్ రూపంలో రూపొందించి అసెంబ్లీ సభ్యులకు చేరవేస్తూ బాలబాహి వాగ్వివాదాల చర్చల అనంతరం కేసును సిబిఐకి అప్పగిస్తున్నట్లు అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మానించడం తెలంగాణ ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి వ్యతిరేకతతో విమర్శిస్తున్న కాళేశ్వరం ప్రాజెక్ట్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులు అత్యంత గౌరవంగా అభిమానించి ఆరాధించే ప్రాజెక్టులలో కాళేశ్వరం ప్రాజెక్టు ఒకటని తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భావిస్తుండడం గౌరవిస్తుండడం జరుగుతుందన్నారు.ఎన్నికల ముందు మేడిగడ్డ పిల్లర్లు కుంగిపోవడం కాళేశ్వరం ప్రాజెక్టుపై పెద్ద దెబ్బ పడ్డట్టు ప్రభుత్వం విచారణ కమిటీలను నియమిస్తూ వస్తుందన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టును లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అని కూడా పిలుచుకుంటారన్నారు.ప్రాజెక్టు సమగ్ర స్వరూపాన్ని మాజీ భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు పకడ్బందీగా నిర్మించారని దాని స్వరూపాన్ని వివరిస్తూ 3 బ్యారేజీలు, 15 రిజర్వాయర్లు, 19 సబ్ స్టేషన్లు,21 పంప్ హౌజులు, 203 సొరంగాలు,1531కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్, 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్, 141 టీఎంసీల స్టోరేజ్ కెపాసిటీ,530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్,240 టీఎంసీల నీటి వినియోగం,లాంటి అత్యధిక వినియోగంతో నిర్మించబడిన కాళేశ్వరం ప్రాజెక్టు ఎక్కడ దెబ్బతిన్నదో ఎక్కడ కృంగిపోయినదో ఎక్కడ ఎర్రలు బాసినదో తెలంగాణ ప్రజలకు క్లారిటీగా వివరించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందన్నారు.వాటన్నిటినీ పక్కనపెట్టి 97 వేల కోట్ల పైచిలుకు ఖర్చుతో నిర్మించబడిన కాళేశ్వరం ప్రాజెక్టు లక్ష కోట్ల అవినీతి జరిగిందని విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ నేతలు,బిజెపి నేతలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఒక్కసారిగా విరుచుకుపడ్డారన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై సీనియర్ ప్రజా ప్రతినిధులు ఈటల రాజేందర్,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఇతర ప్రజాప్రతినిధులు కాళేశ్వరం ప్రాజెక్ట్ అద్భుతాలను అభినందిస్తూ తెలంగాణ ప్రజలకు ఏ విధంగా దోహదపడగలుగుతుందో నాడే వివరించారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఓటమి తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు కాస్తంత దూరంగా ఉంటున్న మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు సమయానుకూలంగా అభివాదాలు చేస్తూ ప్రజల కష్టాల్లో సహాయపడాలని పార్టీ శ్రేణులకు సూచనలు ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిస్తున్నారన్నారు.10 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రాన్నే కాకుండా జాతీయస్థాయి రాజకీయాలను ప్రభావితం చేసిన కేసీఆర్ ను ఎలాగైనా చిక్కుల్లోనికి నెట్టాలని ప్రభుత్వపక్షం బిజెపి పక్షం ఏకమై ఏకంగా ఢిల్లీ పెద్దలను సైతం రంగంలోనికి దింపారని నేడు జరుగుతున్న కుట్రలు బహిర్గతం చేస్తున్నాయన్నారు.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా భారత దేశ వ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా కేసీఆర్ లాంటి ఉద్యమ నేత కేసిఆర్ లాంటి జ్ఞానవంతుడు కేసీఆర్ లాంటి రాజకీయ పరిజ్ఞానం కలిగిన నేతలు చాలా అరుదుగా ఉంటారని అలాంటి నాయకులను కాపాడుకోవాల్సిన సమయంలో కోల్కోలేని దెబ్బ కొట్టడానికి చివరికి కన్న కూతురిని సైతం రాజకీయ స్వార్థాలకు ఉపయోగించుకునే దుర్బలమైన స్థితిని తెలంగాణ రాష్ట్రంలో చూడాల్సి వస్తుందన్నారు.ఆంధ్రప్రదేశ్ పాలనపై ఒక్కడైనా స్పందిస్తున్నారా అంటూ తీవ్రంగా హెచ్చరించారు.ఆంధ్రాలో 60 వేల కోట్లకు పైగా ఆస్తి కలిగిన షిప్పును సీజ్ అనే పదంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీజ్ చేయగా సీజ్ చేయబడిన షిప్పుపై అనేకమైన కేసులు పెట్టినప్పటికిని అట్టి కేసు సిబిఐకి అప్పగించగా కేసులో ఎలాంటి పసలేదని తేల్చేసి షిప్పు విడుదల చేసినట్లు తెలుగు రాష్ట్రాల ప్రజలందరూ సిబిఐ కేసు విచారణను ప్రత్యక్ష కోణాలలో చూశారన్నారు.కేంద్రం కేసిఆర్ పై కక్ష కట్టిందని రాష్ట్ర బిజెపి నేతలు తెలంగాణలో కేసీఆర్ ను అణిచివేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వానికి సహకరిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నేతలు తీవ్రంగా విమర్శిస్తున్నారన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ను ఎలాగైనా నిలువరించాలని కేసులపాలు చేస్తున్నట్లు తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు.తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించుకున్న కేసీఆర్ ను అణిచివేయడమనేది తెలంగాణ ప్రజలకు,తెలంగాణ సమాజానికి,తెలంగాణ ఆత్మగౌరవానికి, వ్యతిరేకంగా చేస్తున్న ప్రయత్నమేనని బిఆర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నారు.ప్రస్తుతం కాళేశ్వరం ప్రాజెక్టును ఉపయోగిస్తారా పక్కన పెడతారా వేచి చూడాలన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టును మూసేస్తారా కూల్చేస్తారా అంటూ బీఆర్ఎస్ శ్రేణులు విరుచుకుపడుతున్నారు.తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును తప్పుపడుతుందా అవినీతి జరిగిందని ఆరోపిస్తుందా సరియైన పందాను వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శత్రువు శత్రువు మిత్రులవుతున్నారని విశ్లేషించారు.కెసిఆర్ లాంటి నేత తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆత్మగౌరవంతో పనిచేశారని దేశం మొత్తం గమనించి అభినందించిందన్నారు.దీనమ్మ జీవితం ఒక్క బక్క బలసనోన్ని ఎదుర్కోవాలంటే గిన్ని శక్తులు ఏకం కావాలా అంటూ హితవు పలికారు.ఢిల్లీ పీఠాలను సైతం తన వైపు తిప్పుకున్న శక్తివంతమైన నాయకుడు కేసీఆర్ కు తెలంగాణలో ఆత్మగౌరవంతో పాటు అవినీతి పరీక్ష ఎదురైందన్నారు.విచారణను నిజాయితీగా కొనసాగిస్తారా కావాలనే ఇరికిస్తారా ముందు ముందు జరగబోయే విచారణలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై కాలమే సమాధానం చెబుతుందన్నారు.

# ఆడబిడ్డల పోరు గడ్డ..

**వరంగల్లో తొలి బతుకమ్మ వేడుకలు స్వాగతనీయం**

**రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హజారే మంగమ్మ వంటి ధీనవనితలొచ్చిన నేల ఓరుగల్లు**

**నేను, మంత్రి సీతక్క, టూరిజం ఎండీ క్రాంతి ముగ్గురం మహిళమే**

**వరంగల్‌లో టూరిజం శాఖ తొలి బతుకమ్మ వేడుకను విజయవంతం చేస్తాం**

**పోస్టర్ ఆవిష్కరణలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

జై భీమ్ న్యూస్ హైదరాబాద్

ఆడబిడ్డల పోరుగడ్డ... వరంగల్ లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో తొలి బతుకమ్మ వేడుకలు నిర్వహించడం స్వాగతనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు. రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హజారే మంగమ్మ వంటి ధీనవనితలు వచ్చి నేల ఓరుగల్లు అని ఆమె పేర్కొన్నారు. అటువంటి వరంగల్ జిల్లాలో టూరిజం శాఖ నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను మొదటిసారిగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం ప్రశంసానీయమని చెప్పారు. సోమవారం తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, టూరిజం కార్పొరేషన్ ఎండీ వల్లూరి క్రాంతి, సాంస్కృతిక విభాగం సంచాలకులు మామిడి హరికృష్ణ, బతుకమ్మ పండుగ నిర్వాహకురాలు దిల్లీశ్వరి పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ?పూలతో దేవున్ని కొలిచే ఈ పండుగ ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేకత అని చెప్పుకొచ్చారు. ?బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదని, ఇది తెలంగాణ ఆత్మగౌరవ వేడుక అని సురేఖ వివరించారు. ?మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండే, సమాజాన్ని, కుటుంబాలను కలిపే పండుగ అని చెప్పారు. ?ప్రకృతి, పర్యావరణం, పూలతో మన బంధాన్ని ప్రతిబింబించేలా సంబరాలు చేస్తామన్నారు. ?ప్రతి తెలంగాణవాసి గుండెల్లో పూల పరిమళంలా నిలిచేలా ఉత్సవం చేస్తామన్నారు. మహిళలకు అత్యంత ప్రత్యేకమైన ఈ పండుగలో, ఎంగిలి పూలతో ప్రారంభించి తొమ్మిది రోజులు తీరొక్క పువ్వుతో బతుకమ్మ పేర్చి ఘనంగా జరుపుకుంటారన్నారు. బాధలను మరిచి, బంధువులతో కలిసి పాటలు పాడుతూ, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా సాగే పండుగ బతుకమ్మ అని అన్నారు. బతుకమ్మ పండుగను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత

**సిబిఐ విచారణకు బిజెపి ముందునుంచే డిమాండ్**

**ఆలస్యంగా అయినా స్పందించిన ప్రభుత్వం**

**కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్య**

**22 నెలల పాటు నిర్లక్ష్యం చేశారన్న లక్ష్మణ్**

హైదరాబాద్,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్) :

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్ బాధ్యత వహించాలని బిజెపినేత కేంద్రమంత్రి బండిసంజయ్ తెలిపారు. కాళేశ్వరంపై బిజెపి వైఖరే నిజమని మరోసారి రుజువైందని అన్నారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై బిజెపి సిబిఐ విచారణను కోరిందని, కాంగ్రెస్ మాత్రం బిఆర్ఎస్ ను కాపాడుతూ ఆలస్యం చేసిందని విమర్శించారు. నిజానికి తలవంచి సిబిఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు అప్పగింతకు అంగికరించారని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే సిబిఐకి లేఖ ఇవ్వాలని బండి సూచించారు. గతంలో ఒఆర్ఆర్ టోల్ -టెండర్లపై కాంగ్రెస్ సిట్ ను ప్రకటించిందని, అది నేటికి ఆచరణ రూపంలోకి రాలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డైలీ సీరియల్ లా కొనసాగుతోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. కాళేశ్వరం అవినీతికి బీఆర్ఎస్ పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కాళేశ్వరం అవినీతికి ముమ్మాటికీ బీఆర్ఎస్ కారణమని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ సీబీఐ విచారణను తొలిసారిగా కోరిందని గుర్తుచేశారు బండి సంజయ్ కుమార్. కాంగ్రెస్ మాత్రం బీఆర్ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 22 నెలలు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం చేసిందని.. తీరా ఇప్పుడు సీబీఐకి ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం కేసు సీబీఐకి ఇవ్వాలని మొదటి నుంచి బీజేపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ఆధారాలతో సీబీఐకి సహకరించాలని సూచించారు. తెలంగాణ ప్రజల ధనాన్ని బీఆర్ఎస్ నేతలు మెక్కినదంతా కక్కించాలని హెచ్చరించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం అవినీతిలో లేరనే విషయాన్ని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై గౌరవం లేకుండా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడతారని ధ్వజమెత్తారు. ఎన్నికల కమిషన్‌పై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు సరికాదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. కేసీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు వలనే సీబీఐ విచారణను ఆలస్యం చేశారని ఆరోపించారు. విధిలేని పరిస్థితుల్లోనే రేవంత్ రెడ్డి.. కాళేశ్వరాన్ని సీబీఐకు అప్పగించారని చెప్పుకొచ్చారు. 22నెలలు ఎందుకు ఆలస్యం చేశారో రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలిని నిలదీశారు. సీబీఐ విచారణపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించటం లేదు? అని ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ అంటే.. కేటీ-ఆర్ భుజాలు తడుముకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు అహం తగ్గలేదని.. ప్రజలు ఓడించినా బుద్ధి రావటం లేదని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని పీసీసీ హోదాలో రేవంత్ అన్నారని గుర్తుచేశారు. అన్ని ఆధారాలను రేవంత్ రెడ్డి సీబీఐకు ఇవ్వాలని సూచించారు. తెలంగాణ సంపను దోచుకున్న వారిని ఖచ్చితంగా శిక్షించాలని హెచ్చరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు లేదని తెలిపారు.

# రాహుల్ వ్యాఖ్యలు దారుణం: రవిశంకర్ ప్రసాద్

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్) :

రాహుల్ గాంధీ వ్యాఖ్యలు తనను తాను కించపరచుకోవడమే కాకుండా ఓటర్లను అవమానించేలా ఉన్నాయని భాజపా మండిపడింది. రాహుల్ గాంధీ ఎక్కడ మాట్లాడినా.. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అర్థం చేసుకునేందుకు సమయం పడుతుంది. ఇప్పుడు అణుబాంబు, హైడ్రోజన్ బాంబు అంటున్నారు. అసలు ఎన్నికలకు వీటికి ఏం సంబంధం అని కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. ఆయన బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమాన పరుస్తున్నారని అన్నారు.

# భారత్, రష్యాలది బలమైన స్నేహం

**పరస్పర అవగాహనతో ముందుకు సాగుతున్నాం**

**షాంఘై వేదిక నుంచి ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):

ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియజేస్తున్నాయన్నారు. భారత్-రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకువెళుతున్నట్లు- పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వక మైందని ప్రధాని అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదలైంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు- చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ- కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

# షాంఘై సదస్సులో అరుదైన ఘట్టం

**ఒకే కారులో పుతిన్‌తోమోడీ ప్రయాణం**

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):

సాధారణంగా పెద్దపెద్ద సదస్సుల్లో దేశాధినేతలు వేర్వేరు కార్ల కాన్వాయ్‌ల్లో వేదికల వద్దకు చేరుకొంటారు. కానీ, తింజియన్‌లోని షాంఘై సహకార సదస్సులో మాత్రం భారత ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ఒకే కారులో బయల్దేరి వేదిక వద్దకు చేరుకోవడం విశేషం. ఈ విషయాన్ని స్వయంగా ప్రధాని ట్విటర్‌లో పంచుకొన్నారు.ఎస్‌సీవో సదస్సు వేదిక వద్ద ప్రొసీడింగ్స్ ముగిసిన తర్వాత.. అధ్యక్షుడు పుతిన్, నేను కలిసి ఒకే కారులో మా ద్వైపాక్షిక భేటీ- వేదిక వద్దకు చేరుకొన్నాం. ఇద్దరి మధ్య చర్చలు ఎప్పుడూ లోతుగా జరుగుతాయని పేర్కొన్నారు. ఇరు దేశాధినేతల మధ్య నెలకొన్న స్నేహబంధానికి ఈ జర్నీ గుర్తుగా నిలిచింది. షాంఘై సహకార సదస్సుకు పుతిన్ తన వాహన కాన్వాయ్‌ను తీసుకొచ్చారు. దీనిలో ఆయన వాడే ఆరస్ సెనేట్ లిమోసిన్ కూడా ఉంది. దీనికి ప్రత్యేకంగా చైనా డిప÷-లొమేటిక్ లైసెన్స్ కేటాయించింది. అమెరికా అధ్యక్షుడు వాడే బీస్ట్‌లా దీనిలో కూడా రష్యా (షశ) అధినేత రక్షణకు చాలా ఫీచర్లను అమర్చారు. ఈ కారు చాలా ఆకర్షణీయంగా రోల్స్ రాయిస్, బెంట్లీ-మోడల్స్‌ను కలిపి తయారుచేసినట్లు అనిపిస్తుంది. అత్యంత విలాసవంతగా ఉన్న ఈ వాహనంలో 4.4లీటర్ వీ8 పెట్రోల్-హైబ్రిడ్ ఇంజిన్ వాడారు. 2018లో పుతిన్ నాలుగోసారి ప్రమాణ స్వీకారం సందర్భంగా ఇది విధుల్లోకి వచ్చింది. ఇది దాదాపు ఏడు టన్నుల బరువు ఉంటుందని సమాచారం. ఇది తూటా, బాంబు దాడులను తట్టుకోగలదు. వీఆర్-10 బాలిస్టిక్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న మెటిరియల్‌తో నిర్మించారు. దీనిలో రసాయన దాడి నుంచి అధ్యక్షుడిని రక్షించేందుకు అన్ని ప్రత్యేక సౌకర్యాలున్నాయి. అదనపు ఆక్సిజన్ అందించేందుకు ఏర్పాట్లు- చేశారు. అగ్ని ప్రమాదాలను నివారించే వ్యవస్థ కూడా దీనిలో ఉంది.

# రాష్యా చమురు కొనుగోళ్లు సమర్ధనీయమే

**కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ పూరి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):

రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంలో భారత్ ఎలాంటి నిబంధనలు ఉల్లంఘించలేదని కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి హర్దీప్‌సింగ్ పూరి తేల్చిచెప్పారు. ఇది భారత్ తన అవసరాల కోసం చేస్తున్న ప్రయత్నంగా అభినందించారు. దీనికి అమెరికాకు అభ్యంతరం ఉండాల్సిన అవసరం లేదన్నారు. అంతర్జాతీయ పరిస్థితులు, ధరల కారణంగానే తాము మాస్కో నుంచి చమురు కొనుగోలు చేస్తున్నట్లు- ఇప్పటికే పలుమార్లు స్పష్టంచేసింది. భారత్ అన్ని అంతర్జాతీయ నిబంధనలను పూర్తిగా గౌరవించడం వల్లే చమురు బ్యారెల్ ధర 200 డాలర్లకు చేరకుండా చూసిందని పేర్కొన్నారు. కొందరు విమర్శకులు రష్యా చమురుకు భారత్ లాండ్రోమ్యాట్‌గా మారిందని విమర్శిస్తున్నారని.. అసలు అవి వాస్తవానికి ఏమాత్రం దగ్గరగా లేవని చెప్పారు.రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకొనే చమురు రేట్లు- జీ-7 దేశాలు విధించిన ప్రైస్ క్యాప్‌కు అనుకూలంగా ఉన్నాయని పురి గుర్తు చేశారు. ఈ వ్యూహాన్ని జీ-7 దేశాలు రష్యా ఆదాయాన్ని నియంత్రించడం కోసం అమల్లోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. ప్రపంచ చమురుధరలను స్థిరకరించే యంత్రాంగంగా భారత్ పని చేస్తోంది. ప్రస్తుతం న్యూఢిల్లీ చమురు దిగుమతుల్లో రష్యా వాటా 37శాతంగా ఉంది. అమెరికా ఆంక్షలకు ఏమాత్రం భయపడకుండా రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ కొనసాగిస్తోంది.

# షాంఘై సదస్సు వేళ స్వరం మార్చిన అమెరికా

**భారత్ అమెరికా సంబంధాలు మరింత బలోపేతం**

**అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో వెల్లడి**

న్యూఢిల్లీ,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):

షాంఘై సహకార సదస్సు వేళ భౌగోళిక రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటివరకు భారత్‌పై నోటికి వచ్చిన విమర్శలు చేసిన ట్రంప్ కార్యవర్గం మెల్లగా స్వరం మార్చింది. మోదీ-పుతిన్ ద్వైపాక్షిక భేటీకి కొన్ని నిమిషాల ముందు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా భారత్-అమెరికా సంబంధాలను కొనియాడారు. వీటిని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకొంటున్నట్లు- ప్రకటించారు. భారత్-అమెరికా సంబంధాలు సరికొత్త శిఖరాలను అందుకొంటున్నాయి. 21వ శతాబ్ధంలోనే ఓ అర్ధవంత మైన సమగ్ర బంధం. ఈ నెలలో మా మిత్రత్వాన్ని ముందుకు తీసుకెళ్లే అంశాలపై దృష్టిపెడుతున్నాం. వీటిల్లో సృజనాత్మకత, వ్యాపారం నుంచి రక్షణ, ద్వైపాక్షిక అంశాలు ఉండనున్నాయి. ఇరుదేశాల ప్రజల మధ్య నెలకొన్న స్నేహమే మా సహకారానికి పునాదులుగా నిలిచి మమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. అంతేకాదు మా ఆర్థికబంధంలోని అద్భుతమైన అవకాశాలను మేము గుర్తించామని మార్కో రూబియో పేర్కొన్నారు. యురేషియాలోని కీలక శక్తులైన భారత్, చైనా, రష్యా ఒకే వేదికపై నిలిచిన వేళ మార్కో రూబియో వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఈ వ్యాఖ్యలకు కొన్ని గంటల ముందే ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో నోటికి వచ్చినట్లు- భారత్‌పై మాట్లాడారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని న్యూఢిల్లీనే చేస్తోందన్నారు. మరోవైపు ఇప్పటికే ట్రంప్ విధించిన సుంకాలు చాలావరకు చట్ట విరుద్ధమని అమెరికా ఫెడరల్ అప్పీల్స్ కోర్టు తీర్పు ఇచ్చింది. అధ్యక్షుడు ట్రంప్ తన ఆర్థిక అధికారాలను అతిక్రమించి అధికంగా టారిఫ్‌లను పెంచినట్లు- పేర్కొంది. 7-4 తేడాతో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తులు ఈ తీర్పు వెలువరించారు. ఈ క్రమంలో రూబియో ప్రకటన నష్ట నివారణ చర్యల్లో భాగంగా చేశారా అన్న కోణంలో విశ్లేషకులు భావిస్తున్నారు.

# సంపాదకీయం

## అవినీతి నిర్ణయాలపై నిగ్గు తేల్చాల్సిందే !

కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓరకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఎపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తుచేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విబజన తరవాత తెలంగాణ, ఎపిలుఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో, అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనా టి పాలకులపై ప్రత్యేక విచారణ కమిషన్‌లు వేయాలి. జగన్, కెసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహా రాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూను కుంది.రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అదికేవలం కమిషన్ల కోసం, కెసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే...కెసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమిషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమిషన్‌ను రద్దు చేయమని కోరరు. ఆందోళనలు చేయాలని పిలుపునివ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కెసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబపాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పుపట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు- ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడం తోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజప్రాసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి ఓదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యంగురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్‌ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్‌ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్‌ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్‌ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కెటిఆర్, మరీస్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసంబ్లీకి కరావడం లేదు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమిషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమిషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడినవారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరవాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కెసిఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమిషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారలును జైళ్లల్లో వేయాలి. ఈ కేసులను త్వరగా తేల్చి సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలి.

## కాళేశ్వరంపై సిబిఐ విచారణ

హైదరాబాద్,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):

కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణకు ఇవ్వడాన్ని నిరసరగా శాసన మండలిలో బీఆర్‌ఎస్ సభ్యులు ఆందోళన నిర్వహిస్తున్నారు. చైర్మన్ పోడియాన్ని ముట్టడించిన ఎమ్మెల్సీలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేస్తున్నారు. మండలి కార్యకలాపాలను అడ్డుకున్నారు. జై తెలంగాణ నినాదాలతో మండలిని హోరెత్తించారు. కాళేశ్వరం నివేదిక ప్రతులను చించి చైర్మన్‌పైకి విసిరి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్‌కు సీబీఐ వద్దు, రేవంత్‌కు సీబీఐ ముద్దు, రాష్ట్రాన్ని బాగుచేస్తే సీబీఐ కేసులా.. సిగ్గుసిగ్గు, బడేభాయ్.. చోటేభాయ్ ఏక్ హై.. కాళేశ్వరం రిపోర్ట్ ఫేక్ హై, వియ్ వాంట్ జస్టిస్ అంటూ అంటూ నినాదాలు చేసారు.

# వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలి

**సీఎం రేవంత్ రెడ్డి**
**వరద నష్టం పై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి**
**సెప్టెంబర్ నెలాఖరు లోపు డిజాస్టర్ ఫండ్ యూసి సమర్పించాలి**
**24ఐ7 అత్యవసర సిబ్బంది అందుబాటులో ఉండాలి**
**భారీ వర్షాలు, వరద సహాయం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎం**



జై భీమ్ న్యూస్ వరంగల్

వరద సహాయక చర్యలను అధికారులు పకడ్బందీగా అందించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం భారీ వర్షాలు , వరద సహాయం పై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తం కుమార్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకట్ స్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో భారీ వరదల కారణంగా దెబ్బతిన్న కాల్వలు, చెరువులు, కుంటల వివరాలు సేకరించాలని, వీటి మరమ్మత్తు, పునరుద్ధరణకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వరదల వల్ల మరమ్మతులకు గురైన పంచాయతీ రోడ్లు, రోడ్లు భవనాల శాఖ రోడ్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధుల క్రింద పునరుద్ధరణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. విపత్తుల కారణంగా జరిగిన మానవ ప్రాణ నష్టం, పశువుల ప్రాణ నష్టం కు అందించే పరిహారం సైతం డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు వినియోగించాలని సీఎం అధికారులకు తెలిపారు. వరదల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్న నేపథ్యంలో డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు రాష్ట్రం వద్ద అందుబాటులో ఉన్నాయని చెబుతున్నారని, గత వరదల సమయంలో వినియోగించిన నిధులను పూర్తి స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ క్రింద జమ చేసి కేంద్రం నుంచి మరింత సహాయం రాష్ట్రానికి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, సెప్టెంబర్ నెలాఖరు వరకు డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులు యూసీ లను సమర్పించాలని సీఎం ఆదేశించారు. గతంలో వరదల సమయంలో పాడైన రోడ్ల మరమ్మత్తు పనుల కు ఖర్చు చేసిన నిధులు డిజాస్టర్ మేనేజ్మెంట్ కింద నమోదు చేస్తూ వివరాలు అందించాలని సీఎం జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆగస్టు నెలలో కురిసిన వర్షాల కారణంగా రాష్ట్రంలో దాదాపు రెండు లక్షల ఎకరాల పంట నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా లభించిందని, వీటికి పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. సెప్టెంబర్ 2 నుంచి 6 వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ సూచనల మేరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వరద సహాయక చర్యలు పకడ్బందీగా చేపట్టాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. వరద సహాయక చర్యలకు కలెక్టర్లకు అవసరమైన నిధులను ప్రభుత్వం విడుదల చేస్తుందని, డిజాస్టర్ మేనేజ్మెంట్ నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అక్కడ వారికి అవసరమైన వైద్యం ఆహారం ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. వరదల నేపథ్యంలో విద్యుత్ పునరుద్ధరణ యుద్ధ ప్రాతిపదికన జరిగేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్, ఇతర పరికరాలు ఫీల్డ్ లో సిద్ధం పెట్టుకోవాలని, విద్యుత్ సిబ్బంది సెలవులు రద్దు చేయాలని, మొబైల్ ట్రాన్స్ ఫార్మర్ లు సన్నద్ధం చేయాలని, ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు. వరదల గురించి ప్రజలకు సామాజిక మాధ్యమాల్లో, ఎఫ్.ఎం రేడియో, వివిధ మాధ్యమాల ద్వారా ముందస్తు సమాచారం అందించాలని అన్నారు. ఉధృతంగా ప్రవహించే వాగులు, నీటి వనరుల సమాచారం తెలుసుకొని, వాటికి సమీపంలో ఉన్న రోడ్లు వంతెనల పై రాకపోకలను నిలిపివేయాలని, దీని కోసం స్థానిక పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రి వరకు వైద్యులు సిబ్బంది సకాలంలో విధులకు హాజరయ్యేలా చూడాలని , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును కలెక్టర్లు పర్యవేక్షించాలని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, ఆగస్టు 26 నుంచి 28 తేదీలలో భారీ వర్షాలు మన రాష్ట్రంలో కురిసాయని ముఖ్యంగా మెదక్, కామారెడ్డి, సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురువడంతో అధికంగా ఆస్తి నష్టం సంభవించిందని అన్నారు. జాతీయ రహదారి చాలా చోట్ల పెద్ద డ్యామేజీ జరిగిందని అన్నారు. ఈ వీడియో సమావేశం లో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి పి ఓ కల్పన, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు పేలుస్తా

**పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు**
**మరోమారు మోడీపై రాహుల్ విమర్శలు**

పాట్నా,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్) :

ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణుబాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బతీసేందుకు భాజపాకు అనుమతించబోం. అందుకే ఈ యాత్ర నిర్వహించాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్రలో, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బిహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదలైన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1,300 కి.మీ. మేర కొనసాగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోడీ ప్రయత్ని స్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చైనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్‌ఐఆర్ ప్రక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు- హెచ్చరించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన శక్తులే ఇప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఏం జరిగినా.. రాజ్యాంగాన్ని హత్య చేయడానికి అనుమతించము. బీహార్ ఒక విప్లవాత్మక రాష్ట్రం. ఇది దేశం మొత్తానికే ఒక సందేశాన్ని పంపింది. మేము ఓటు- దొంగతనం జరగనివ్వము అని రాహుల్ అన్నారు. బీహార్ ప్రజలు తమ ఓటు- హక్కును కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని లేకుంటే.. మోడీ, అమిత్‌షాలు మిమ్మల్ని ముంచేస్తారని ఖర్గే హితవు పలికారు. నేడు ఆయన ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు-చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోడీకి దొంగతనం చేసే అలవాటు ఉంది. ఆయన ఓట్లను, డబ్బును దొంగిలిస్తారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు. ప్రధాని మోడీ జరగబోయే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీతో గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారు. మీరు అప్రమత్తంగా ఉండండి. మీరు అప్రమత్తంగా లేకపోతే.. మోడీ, అమిత్ షాలు మిమ్మల్ని ముంచేస్తారు అని ఖర్గే అన్నారు. స్వాతంత్యం÷-ర వచ్చిన తర్వాత బాబాసాహెబ్ అంబేద్కర్, జవహర్‌లాల్ నెహ్రూ, మహాత్మాగాంధీలు దేశానికి ఓటు- హక్కుని తెచ్చారు. మనం ఆ హక్కును కోల్పోకూడదు. మన ఓటు- హక్కులకు ఉన్న ముప్పును తొలగించాలి అని ఖర్గే అన్నారు.

## ప్రమాదంలో భారత ఎన్నికల ప్రక్రియ

**ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ**
**నేను ఏ పార్టీకి చెందిన వ్యక్తిని కాదు**
**గతంలో తన తీర్పులను సమర్థించుకున్న జస్టిస్ సుదర్శన్ రెడ్డి**

హైదరాబాద్,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్) :

భారతదేశంలో ఎన్నికల ప్రక్రియ ప్రమాదంలో పడబోతోందని ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు. ఎన్నికల సంఘం అత్యున్నతమైన వ్యవస్థ అని ఉద్ఘాటించారు. సోమవారం తాజ్ కృష్ణాలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలతో జస్టిస్ సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. తాను ఇండియా కూటమి అభ్యర్థిని కాదని.. ప్రతిపక్షాల అభ్యర్థినని సుదర్శన్ రెడ్డి నొక్కిచెప్పారు. తాను ఏ పార్టీ సభ్యత్వం స్వీకరించనని స్పష్టం చేశారు. తనపై ఏవేవో ముద్రలు వేస్తున్నారని... అస్సలు బాధగా లేదని చెప్పుకొచ్చారు. తనపై విమర్శలు చేస్తే ఉప రాష్ట్రపతి ఎన్నికల పోటీ నుంచి వెనక్కు తగ్గనని తెలిపారు. తనను విమర్శిస్తే ఈ ఎన్నికల పోటీ- నుంచి వెనక్కు తగ్గి సైలెంట్ అయిపోతానని కొంతమంది అనుకు న్నారని పేర్కొన్నారు. తనను విమర్శించే వారు తాను ఇచ్చిన తీర్పు ఒక్కసారి చదవాలని సూచించారు. కోర్టు తీర్పుల గురించి మాట్లాడేవారు వాటిని చదివి మాట్లాడాలని కోరారు. అది తన తీర్పు కాదని.. కోర్టు తీర్పు అని ఉద్ఘాటించారు. తన తీర్పును 11 మంది న్యాయమూర్తులు చదివారని... అందులో ఒక్క విషయాన్ని కూడా మార్చలేకపోయారని సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. సల్వా జుడంపై తీర్పు సందర్భంగా హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని ఆయన మాట్లాడారు. రాజ్యాంగ వ్యవస్థలు మసకబారుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ మాట్లాడాల్సిన అవసరముందన్నారు. ఓటు- వేసే ప్రతి పౌరుడు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజకీయ అభిప్రాయాన్ని కలిగి ఉంటారని అన్నారు. నేను ప్రతి ఎన్నికల్లో పాల్గొని నా ఓటు- హక్కు వినియోగించుకున్నాను. పౌరహక్కులు, సామాజిక న్యాయం, ఆదేశిక సూత్రాల గురించి నేను మాట్లాడుతాను. రాజకీయ ముళ్లకిరీటం ఎందుకు నెత్తిన పెట్టుకున్నారని కొందరూ అడుగుతున్నారు. వాళ్లందరికీ రాజ్యాంగాన్ని పట్టుకొని సమాధానం చెబుతున్నాను. ఉప రాష్ట్రపతి పదవి రాజకీయపరమైన పదవి కాదని సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. ఐదుసార్లు రాజ్యాంగంపై నేను ప్రమాణం చేశాను. రాజ్యాంగానికి లోబడి ఉండటమే కాదు, కాపాడటం నా బాధ్యతని, ఆదేశిక సూత్రాలను పాటించే వ్యక్తిని నేను అని అన్నారు. ఈ దేశంలోని ప్రజలు ముందు ఓటర్లు, తర్వాతనే పౌరులు అయ్యారు. ఓటరు లిస్ట్ చిత్తు కాగితం అని కొంతమంది అనుకుంటున్నారు. మాకు ఇష్టం ఉన్న వారి పేరు రాస్తాం, ఇష్టం లేని వాళ్ల పేర్లు రాయమంటే ఎలా అని ప్రశ్నించారు. మెజారిటీ ఉంది చట్టం చేస్తాం అంటే ఎలా..? రాజ్యాంగం మంచి వాళ్ల చేతుల్లో ఉన్నంత వరకే దానికి రక్షణ అని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

# వరంగల్ ప్రజావాణికి 120 దరఖాస్తులు





**జైభీమ్ న్యూస్ వరంగల్**

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి గార్లతో పాటు పాల్గొని ప్రజల నుంచి వినతులు లు స్వీకరించడమైనది. ఈ ప్రజావాణి కి 120 దరఖాస్తులు రాగా వాటిని వివిధ శాఖల అధికారులకు ఎండార్స్ చేయడమైనది. అధిక సమస్యలపై వచ్చిన దరఖాస్తులు రెవెన్యూ 58, జి. డబ్లు.ఎం.సి 29 రాగా మిగతా శాఖలకు 33 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో మరియు డిఆర్డిఏ ఇంచార్జ్ పిడి రాంరెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, సంక్షేమ శాఖ హాస్టల్ ఆర్సివో అపర్ణ, సంక్షేమ శాఖ అధికారి రాజమణి మరియు సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య వరంగల్ ఎన్ఐటి కు చేరుకోగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, ఇతర అధికారులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ నుండి ఎన్ఐటి వద్దకు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, కమిటీ సభ్యులు చేరుకోగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అధికారులు మొక్కను అందించి ఘనంగా స్వాగతం పలికారు. పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య, సభ్యులతో జిల్లా కలెక్టర్, అధికారులు సమావేశమయ్యారు.

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను కలిసిన ఎస్టీ ఉద్యోగుల సంఘం నాయకులు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సోమవారం రోజున టీజి ఎన్ పి డి సి ఎల్ కార్పొరేట్ ఆఫీస్ లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య ను కలిసి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీ అసోసియేషన్ కంపెనీ సెక్రటరీ శ్రీరామ్ నాయక్ మాట్లాడుతూ టి జి ఎన్ పి డి సి ఎల్ యందు ఎస్సీ,ఎస్టీ సెల్ ఏర్పాటు చేయవలసిందిగా, ప్రతి ఆరు నెలలకు ఒకసారి పి.ఎన్.సి మీటింగ్ పెట్టాలని, రూల్ ఆఫ్ రిజర్వేషన్ కచ్చితంగా పాటించాలని, ఫుల్ టైం ఆఫీస్ బేరర్ కేటాయించాలని వివరించడం జరిగింది. దీనిపై ఎస్సీ ఎస్టీ చైర్మన్ మాట్లాడుతూ టి జి ఎన్ పి డి సి ఎల్ యందు ఎస్సీ ఎస్టీ సెల్ ను వెంటనే ఏర్పాటు చేయవలసిందిగా, ప్రతి ఆరునెలలకు ఒకసారి పి ఎన్ సి మీటింగ్ ఏర్పాటు చేయవలసిందిగా టీ జీ ఎన్ పి డి సి ఎల్ యాజమాన్యానికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తదనంతరం వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్జీ నాయక్ కంపెనీ ప్రెసిడెంట్ శ్రీరామ్ నాయక్ కంపెనీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## నోటీసులపై మరో వారం గడువు కోరాం: కడియం

హైదరాబాద్,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):మాకు మరో వారం రోజుల గడువు ఇవ్వండి అని ఫిరాయింపు ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కోరారు. కడియం శ్రీహరి తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ స్పీకర్ నుంచి తమకు నోటీ–సు వచ్చింది వాస్తవమేనని అన్నారు. సెప్టెంబర్ 2వ తేదీలోగా నోటీసుకు సమాధానం ఇవ్వాల్సి ఉందని ఆయన తెలిపారు. అయితే ఈ గడువు సరిపోదని, ఈ గడువు తర్వాత కూడా తమకు అదనంగా మరో వారం రోజుల సమయం ఇవ్వాలని కోరగా అందుకు స్పీకర్ సమ్మతించారని ఆయన చెప్పారు. ఈ గడువులో తాము సమాధానం ఇస్తామని కడియం తెలిపారు. పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిన సంగతి తెలిసిందే. రాజ్యాంగంలోని పదవ షెడ్యూలు ప్రకారం ఫిరాయించిన ఎమ్మెల్యేల శాసనసభ్యత్వాలను రద్దు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ ఒకవైపు స్పీకర్‌కు నోటీ–సు ఇవ్వడం, మరోవైపు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఇదిలాఉండగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇటీ–వల ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సమాధానం తెలియజేయాలంటూ నోటీసు పంపించారు.

## ఎమ్మెల్యే రేవూరికి శుభాకాంక్షలు తెలిపిన యూత్ కాంగ్రెస్ నాయకులు

### యూత్ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలలో 20% సీట్లు కేటాయించాలని వినతి

**హన్మకొండ జిల్లా (ఆత్మకూర్) జై భీమ్ న్యూస్**

పరకాల అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్, వివిధ స్థాయి కమిటీ సభ్యులతో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం యూత్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ముక్కోటి దేవతల ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు 100కు పైగా జరుపుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల్లో యూత్ కాంగ్రెస్ లో 20 శాతం సీట్లు కేటాయించాలి. హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కెఆర్ దిలీప్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ కమిటీ బృందంతో కలిసి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కు 20% సీట్లు ఇవ్వాలని కోరారు. అనంతరం సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్న అమలు చేస్తామని అన్నారు. యువతతోనే కాంగ్రెస్ పార్టీకి,దేశానికి బంగారు భవిష్యత్ అని కొనియాడారు. యువత కష్టపడి పనిచేయాలని అలాగే ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని వాటిని ప్రజల్లోకి తీసుకెళ్తూ వ్యతిరేక ప్రచారాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు మంద శ్యామ్, సింగారపు రాజేష్, ఉపాధ్యక్షులు మేకల అనిల్,అచ్చ వర్ష , ప్రధాన కార్యదర్శి శ్రీరామ్,ఆత్మకూర్ అధ్యక్షుడు తనుగుల సందీప్, దామెర అధ్యక్షుడు నల్ల సుధాకర్, నదికూడా అధ్యక్షుడు కుమారస్వామి, పరకాల అధ్యక్షుడు కృష్ణకాంత్,మండల ఉపాధ్యక్షులు మండల నరేష్, రాఘువ, వెంకటేష్, రేగుల రాజు, వెంకటేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## సందర్శకుల కోసం సీపీ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక లౌంజ్ ప్రారంభం





**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపిని కలిసేందుకు వచ్చే సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గది (లౌంజ్)ని వరంగల్ పోలీస్ కమిషనర్ శ్రీ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం ప్రారంభించారు. సందర్శకులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ లౌంజ్ ఏర్పాటు చేయబడింది. ఇందులో కూర్చునే సౌకర్యాలు, త్రాగునీటి సదుపాయం, పత్రికలు వంటి అవసరమైన సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు పోలీస్ కార్యాలయానికి వచ్చే సందర్భంలో వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ లౌంజ్ ఉపయోగపడుతుంది. ప్రజలకు సౌకర్యం కల్పించడం మా ప్రాధాన్యత" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, డేవిడ్ రాజుతో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సాహసి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

లయన్స్ క్లబ్ సాహసి ఆధ్వర్యంలో అడ్వకేట్ కాలనీ గణేష్ మండపంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.రక్తదానం చేయడం వల్ల ఇతరులకు ప్రాణాలను పోయడమే కాకుండా ఆరోగ్యాన్ని ఇస్తుంది.అని జిల్లా లయన్స్ క్లబ్ గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య తెలిపారు. ఈ శిబిరంలో సాహసి క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ బి మాధవి,లయన్ సభ్యులు,కాలనీ వాస్తవ్యులు రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ, రీజినల్ కోఆర్డినేటర్ దుస్స శివశంకర్, జోనల్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య, సాహసి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.రక్త దానం చేసిన వాళ్ళకి ఎంజీఎం హాస్పిటల్ తరపున ధ్రువీకరణ పత్రాలని అందజేశారు.

## కేయూ నూతన అదనపు పరిక్షల నియంత్రణ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ పి. శ్రీనివాస్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ విశ్వవిద్యాలయ నూతన అదనపు పరిక్షల నియంత్రణ అధికారి గా డాక్టర్ పి. శ్రీనివాస్ ప్రస్తుత పరిక్షల నియంత్రణ అధికారి డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య నుంచి బాధ్యతలు స్వీకరించారు, పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అబినందించారు.



# దివ్యాంగునికి న్యాయం చేసిన ప్రజా ప్రభుత్వం

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కుటుంబం**

**2007 నుండి కారుణ్య నియామకం కోసం పోరాటం**

**2023 డిసెంబర్‌లో ప్రజాదర్బార్‌లో విజ్ఞాపన పత్రం ఇచ్చిన కర్నాటి రామకృష్ణ**

**పంచాయతీ రాజ్ శాఖలో పోస్టింగ్ ఇచ్చిన ప్రభుత్వం**

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

కారుణ్య నియామకం కోసం దివ్యాంగుడైన కర్నాటి రామకృష్ణ 18 ఏండ్ల పాటు చేసిన పోరాటం, ఆ కుటుంబం పడిన ఆవేదనకు ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం న్యాయం చేసింది. కర్నాటి నాగేశ్వరరావు కొత్తగూడెం పంచాయతీ రాజ్ శాఖలో పనిచేస్తూ, 2007లో అనారోగ్యంతో మృతి చెందారు. అతనికి భార్య కర్నాటి రాణి, దివ్యాంగుడైన రామకృష్ణ, కోటేశ్వరరావు అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. అప్పటికే 21 సంవత్సరాలు వయసున్న అతని పెద్ద కుమారుడు దివ్యాన్గుడైన కర్నాటి రామకృష్ణ కారుణ్య నియామకం కోసం చేసిన దరఖాస్తును పలు కారణాలతో పరిష్కరించలేదు. దీనితో ట్రిబ్యునల్ ను ఆశ్రయించగా 2013 అక్టోబర్ లో రామకృష్ణ కు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ ఉద్యోగం ఇవ్వలేదు. చిన్న కుమారుడు కోటేశ్వరరావు కి వివాహమై, ఆటో నడుపుతూ కుటుంబంతో విడిగా ఉంటున్నాడు. తల్లి రాణితో రామకృష్ణ ఉంటున్నాడు. దిక్కు తోచని స్థితిలో రాష్ట్రంలో ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి%శీ%ది. దీర్ఘ కాలం నుంచి పెండింగ్ లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించటానికి ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వెంటనే 2023 డిసెంబర్ లో ప్రారంభించిన ప్రజా దర్బార్ లో కారుణ్య నియామకం కొరకు కర్నాటి రామకృష్ణ విజ్ఞాపన పత్రం ఇచ్చారు. ప్రజా దర్బార్ లో ఇచ్చే ప్రతి విజ్ఞాపనను ఆన్ లైన్ లో నమోదు చేసి, పరిష్కరించుటకు సంభందిత అధికారులతో సమీక్ష నిర్వహి స్తున్నారు. కర్నాటి రామకృష్ణ విజ్ఞాపనను %జమీ% అధికారులు పరిశీలించి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ దృష్టికి తెచ్చారు. మంత్రి ఆదేశాలతో పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు భద్రాద్రి- కొత్తగూడెం జిల్లాలో కర్నాటి రామకృష్ణ అర్హతకు తగిన విధంగా నిబంధనల మేరకు ఆఫీసు సభార్డినెట్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అశ్వారావుపేట సబ్ డివిజన్ ముల్కలపల్లి మండలంలో పోస్టింగ్ ఇచ్చింది. ప్రజా దర్బార్ ద్వారా న్యాయం చేసినందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి కర్నాటి రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.



## ఈ నెల 4న కేయూ ఫార్మసీ కాలేజీ గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్స్ ప్రారంభం

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కాలేజీ గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్స్ సెప్టెంబర్ 4వ తేది ఉదయం 9.30 నిమిషాలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో ప్రారంభిస్తునట్టు, దీనికి సంబందించిన ఇన్విటేషన్ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రంకు అందచేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్, గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్స్ చైర్మన్ ఆచార్య జే.కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలిపారు. గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్స్ కన్వీనర్ గా ఆచార్య జి.సమ్మయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆచార్య వై. నరసింహ రెడ్డి వ్యవహరిస్తారని ఆమె తెలిపారు. కాకతీయ విశ్వవిద్యాలయ ఫార్మసీ కాలేజీ గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్స్ సెప్టెంబర్ 4 వ తేది ఉదయం 9.30 నిమిషాలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో ప్రారంభిస్తునట్టు, దీనికి సంబందించిన ఇన్విటేషన్ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం కు అందచేసినట్టు కళాశాల ప్రిన్సిపాల్, గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్స్ చైర్మన్ ఆచార్య జే.కృష్ణవేణి



ఒక ప్రకటనలో తెలిపారు, గోల్డెన్ జూబిలీ సెలబ్రేషన్స్ కన్వీనర్ గా ఆచార్య జి.సమ్మయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆచార్య వై. నరసింహ రెడ్డి వ్యవహరిస్తారని ఆమె తెలిపారు.

## సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి





**ఉద్యోగ సంఘాల జేఏసీ**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పెద్ద ఎత్తున్న ర్యాలీ లు, నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ జంక్షన్ నుంచి కలెక్టరేట్ వరకు ఉద్యోగస్తులతో బారి ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం కలెక్టరేట్ వద్ద ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ మాట్లాడుతూ వృధాప్యంలో లక్షలాది ఉద్యోగుల భద్రతాను, కుటుంబాల సంక్షేమంను బలి తీసుకున్న స్కీమ్ సిపీఎస్ అని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆర్థిక,సామాజిక భద్రత కల్పించకుండా పారిశ్రామికవేత్తలకు, పెట్టుబడిదారులకు లాభం చేకూర్చే విదంగా ఉన్న సిపిఎస్ విధానాన్ని ఉద్యోగులు గత 20 ఏండ్లుగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టో లో పెట్టిన విధంగా కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర నాయకులు,జేఏసీ నేత అన్నమనేని జగన్ మోహన్ రావు మాట్లాడుతూ పెన్షన్ అనునది ఉద్యోగుల హక్కు అని రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో సిపిఎస్ ఉద్యోగుల సంక్షేమం, భద్రత కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల డబ్బులను స్టాక్ మార్కెట్లో పెట్టీ పెన్షన్ ఇవ్వడం అనునది ఉద్యోగుల వృద్ధాప్య జీవితాన్ని పణంగా పెట్టడమే అని పేర్కొన్నారు. వరంగల్ జిల్లా జేఏసీ చైర్మన్ గజ్జెల రాంకిషన్ మాట్లాడుతూ ఉద్యోగుల సామాజిక, ఆర్థిక భద్రత కోసం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని, సి పి ఎస్ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని పేర్కొన్నారు. టీఎస్ యుటిఎఫ్ పక్షాన పెండెం రాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరిస్తుందని వేచి చూశామని ఇకముందు వేచి చూడడం జరగదని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం చేస్తూ కార్యాచరణను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు, పెన్షనర్ల సంఘాల నేతలు, నాలుగవ తరగతి ఉద్యోగ సంఘాల నేతలు మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల జేఏసీ నేతలు బైరీ సోమయ్య, పెండెంరాజు, గణిపాక రాజ్ కుమార్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, గాజె వేణు గోపాల్, ఫణి కుమార్, పుల్లూరు వేణు గోపాల్, సదానందం, పనికెల రాజేష్, కిరణ్ గౌడ్, రఘుపతి రెడ్డి, సదానందం, రాజేష్ కుమార్, హేమ నాయక్, నరేందర్ నాయక్, జగన్ మోహన్ రెడ్డి, బిక్షపతి, కృష్ణమూర్తి, గోపాల్ రెడ్డి, సర్వర్ హుస్సేన్, సీతారాం, కత్తి రమేష్, శ్యామ్ సుందర్, సాంబయ్య, రాజు, రాజేష్ ఖన్నా, మాధవ రెడ్డి, ఖన్నా, రాజమౌళి, సురేష్, భారత్, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, మాధవ రెడ్డి, పావని, శ్రీలత, రాజీవ్, అనూప్, ప్రణయ్, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 3న కేయూలో స్పోర్ట్స్ బోర్డు కార్యవర్గ సమావేశం ఏర్పాటు

**స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకాతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యవర్గ సమావేశం సెప్టెంబర్ 3వ తేది ఉదయం 11.00 గంటలకు, విశ్వవిద్యాలయ సెనెట్ హాల్ లో నిర్వహిస్తునట్టు స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య ఒక ప్రకటనలో తెలిపారు, ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ పరిధిలోని ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల ప్రభుత్వ, ప్రైవేటు, అనుబంధ కళాశాలల వ్యాయమ విభాగ డైరెక్టర్ లు పాల్గొంటారని, 2025 %-% 26 విద్యా సంవత్సరానికి సంబంధించి క్రీడలు, అథ్లెటిక్స్ నిర్వహణ, దానికి సంబందించిన క్యాలెండర్ చర్చిస్తారని, ఇంటర్ కాలేజీ టోర్నమెంట్ లు, ఇంటర్ యూనివర్సిటీలు, సౌత్ %ఓశీఅవ% మరియు అల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ క్రీడలకు క్రీడా జట్ల ఎంపిక, దానికి సంబందించిన నిర్ణయాలు చర్చిస్తాం అన్నారు, ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి, గౌరవ అతిధులు గా రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, ప్రిన్సిపాల్ ఆచార్య టి. మనోహర్, ఫైనాన్సు ఆఫీసర్ డాక్టర్ హబీబుద్దిన్ పాల్గొంటారని, ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల ప్రభుత్వ, ప్రైవేటు, అనుబంధ కళాశాలల వ్యాయమ విభాగ డైరెక్టర్ లు పాల్గొనాలని స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై. వెంకయ్య తెలిపారు.

## పరీక్ష తీరుతెన్నులను విశ్వావిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

కాకతీయ విశ్వవిద్యాలయ ఎల్. ఎల్. బి. (5, 3 సంవత్సరాల) పరిక్షల తీరుతెన్నులను విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల పరిశీలించారు, పరిక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్టు తెలిపారు, పి.జి. కాలేజీ, సి.కే.ఎం. కాలేజీ, ఇతర కాలేజీ లలో పరిశీలించినట్టు తెలిపారు, పరిక్షల నియంత్రణ అధికారి వెంట ఆచార్య ఎస్. నరసింహాచారి, ఆచార్య వై. వెంకయ్య, ఆచార్య ఈసం నారాయణ వున్నారు.


## ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

సెప్టెంబర్ 9న జరగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నికల నేపథ్యంలో ఇండియా కూటమి అభ్యర్థి శ్రీ జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి హైదరాబాద్‌లో ఎంపీల మద్దతు కోసం పర్యటించారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కావ్య మాట్లాడుతూ రాజ్యాంగం పట్ల, రాజ్యాంగ పరిరక్షణ పట్ల స్పష్టంమైన అవగాహన కలిగిన సుదర్శన్ రెడ్డి ఇండియా కూటమి అభ్యర్థిగా, కూటమికి ట్రంప్ కార్డుగా నిలుస్తున్నారని అన్నారు.

## తన ప్రాణాన్ని ఫణంగా పెట్టి కాకి ప్రాణాన్ని కాపాడిన ఫైర్ మెన్ ప్రసాద్



వరంగల్ జై బీమ్ న్యూస్

వరంగల్ మహానగరంలోని 39వ డివిజన్ సాకరాశి కుంట ప్రాంతంలో ఉన్న ఎయిర్టెల్ సెల్ టవర్ కి చుట్టూ తెల్లవారుజాము నుండి కావు కావు అని ఒకటే అరుపులతో కాకులంతా తిరుగుతుండగా స్థానికులు ఇండ్లలో నుంచి బయటికి వచ్చి చూశారు. సెల్ టవరికి కాకి యాలాడుతూ కనబడింది. వెంటనే స్థానికులు ఫైర్ ఆఫీస్ కి ఫోన్ చేశారు. ఫైర్ సిబ్బంది స్పందించి వాహనంతో అక్కడికి చేరుకున్నారు. టవర్కు వేలాడుతున్న కాకిని చూసి చాలా రిస్క్ తో తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఫైర్ మెన్ ప్రసాద్ తన ఆఫీసర్ సూచనల మేరకు తోటి సిబ్బంది సహకారంతో టవర్ ఎక్కి కాకిని రక్షించాడు. కాకిని కాపాడగా అక్కడి నుండి కాకి చాలా సంతోషంగా ఎగిరిపోయింది. అక్కడ ఉన్న స్థానికులు ఫైర్ మెన్ ప్రసాద్ ని అభినందించారు. ఫైర్ ఆఫీసర్ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# కాంగ్రెస్ పార్టీతోనే బలహీన వర్గాలకు సామాజిక న్యాయం..


**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**


కాంగ్రెస్ పార్టీతోనే బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నంది సెంటర్ వద్ద బీసీలకు 42 శాతానికి ఆమోదిస్తూ ఏకగ్రీవ తీర్మానం ఆమోదించిన సందర్భంగా టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు.అనంతరం మాట్లాడారు. బీసీలకు 42% అనేది కాంగ్రెస్ తీసుకున్న చరిత్ర ఆత్మక నిర్ణయమన్నారు.బలహీన వర్గాలు కాంగ్రెస్ పార్టీ పరంగా అభివృద్ధి చెందారేతప్ప ఏ పార్టీల ద్వారా అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజలకు కేవలం కాంగ్రెస్ పార్టీ ద్వారానే ప్రయోజనం జరుగుతుందని మాట్లాడుతూ బీసీ బిల్లు 42 శాతానికి ఆమోదం తెలిపిన సందర్భంగా రాహుల్ గాంధీ,మల్లికార్జున ఖర్గే ,మీనాక్షి నటరాజన్ ,సీఎం రేవంత్ రెడ్డి ,మంత్రివర్గానికి అంతటికి, స్థానిక ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బీసీల పక్షాన



ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.రానున్న స్థానిక ఎలక్షన్లలో ఓటు హక్కు రూపకంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, బీసీ ప్రజలు సోషల్ మీడియా మిత్రులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యా పాలసీ కమిటీ సభ్యులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి





GOVERNMENT OF TELANGANA
SCHOOL EDUCATION (PROG.II) DEPARTMENT

Memo.No.4197 /Prog II/A1/2021 Dated:29.08.2025.

Sub: School Education Department- Constitution of a Committee for Formulation of Telangana Education Policy (TEP) as a guiding document under "Telangana Rising 2047" - Reg.

@@@

Government hereby constitute a Committee for Formulation of Telangana Education Policy (TEP) as a guiding document under "Telangana Rising 2047", keeping in view the National Education Policy, 2020 of the Government of India, and the specific educational needs and aspirations of the State with the following members:

| | | |
|---|---|---|
| 1. | Dr. Keshava Rao, Adviser to Government | : Chairperson |
| 2. | Dr. Kadiyam Srihari, MLA | : Member |
| 3. | Sri Akunuri Murali, IAS (Rtd.), Chairman, TGEC | : Member |
| 4. | Sri K. Ramakrishna Rao, IAS, Chief Secretary to Government | : Member |
| 5. | Dr. Yogita Rana, IAS, Secretary, Education Department | : Member Convener |
| 6. | Prof. Bala Kista Reddy, Chairman, TGHEC | : Member |
| 7. | Any other person as desired by the chairperson | |

2. Terms of References (ToR) :
1. To study the provisions of the National Education Policy, 2020 and adapt them to Telangana's context.
2. To align educational frameworks with emerging job markets, skills, and global opportunities, with special focus on digital transformation, innovation, and entrepreneurship.
3. To recommend measures to strengthen research, and collaboration between academia and industry.
4. To suggest reforms across school, higher, technical, vocational, Skilling and professional education, ensuring accessibility, equity, and quality.
5. Any other terms of reference.

3. The committee is requested to submit its report by 30th October, 2025.

Dr. YOGITA RANA
SECRETARY TO GOVERNMENT

To
The Chairperson/Members concerned.
Copy to
PS/OSD/PA to Chairperson/Members concerned.

//FORWARDED : : BY ORDER //

SECTION OFFICER

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఇందులో ఛైర్మన్ సహా మ్మొత్తం ఏడుగురు సభ్యులు ఉన్నారు. ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు ఈ కమిటీకి ఛైర్మన్‌గా ఉన్నారు. సభ్యులుగా స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ వి.బాలకిష్ట రెడ్డి ఉన్నారు. ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ సెక్రటరీ యోగితా రాణా సభ్య కన్వీనర్‌గా ఉన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపీ) 2020, రాష్ట్ర నిర్దిష్ట విద్యా అవసరాలు, ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ఈ కమిటీ ఎడ్యుకేషన్ పాలసీని రూపొందించనుంది. తెలంగాణ రైజింగ్ 2047 కోసం మార్గదర్శక పత్రంగా తెలంగాణ విద్యా విధానాన్ని రూపొందించడానికి తెలంగాణ ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ జాతీయ విద్యా విధానం నిబంధనలను అధ్యయనం చేయడం, వాటిని తెలంగాణ సందర్భానికి అనుగుణంగా మార్చడం లాంటివి రాష్ట్ర విద్యా పాలసీలో చేర్చుతుంది. ఆవిష్కరణ, వ్యవస్థాపకతలో డిజిటల్ మార్పుపై ప్రత్యేక దృష్టి సారించనుంది. అభివృద్ధి చెందుతున్న ఉద్యోగ మార్కెట్లు, నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలతో విద్యా విధానాన్ని పోటీ పడేలా చేయడం, అకాడమీ, పరిశ్రమల మధ్య పరిశోధన, సహకారాన్ని బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలను సిఫార్సు చేయడం లాంటి వాటి గురించి చర్చిస్తుంది. పాఠశాల, ఉన్నత, సాంకేతిక, వృత్తి, నైపుణ్యం, వృత్తి విద్యలో సంస్కరణలను సూచించడం, సమానత్వం, క్వాలిటీ ఎడ్యుకేషన్ నిర్ధారించడం వంటి సూచనలను కమిటీ చేస్తుంది.

## సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ వెంకటయ్య, టీ.జీ క్యాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**





హన్మకొండ లోని జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్ కులాలు, తెగలు కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అధ్యక్షతన ఎస్సీ,ఎస్టీ రూల్ అఫ్ రిజర్వేషన్, బ్యాక్ లాగ్ వేకెన్సీస్ మరియు రోష్టర్ పట్టిక పై నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు. ఈ సందర్భంగా బ్యాంకు సమీక్ష సమావేశానికి విచ్చేసిన ఎస్సీ , ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్యకి రవీందర్ రావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన అనంతరం బ్యాంక్ టర్నోవర్,బ్యాంకు అబివృద్ధి, రిజర్వేషన్ నియమాకలపై ఖాళీల భర్తీపై పదోన్నతులపై వారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన్ను మహేందర్ ఎల్.డి.ఎం హనుమకొండ సీఈవో వజీర్ సుల్తాన్,ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నీలా దేవి,రాంబాబు నాయక్, లక్ష్మీనారాయణ, శంకర్,ప్రవీణ్, ఎల్ఎండీ జిఎం లు ఉషా శ్రీ, పద్మావతి, డిజిఎం లు అశోక్, ఏజీఏం లు రాజు,మధు,స్రవంతి, కృష్ణమోహన్,బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపం వద్ద మహా అన్నదానం



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు మండల కేంద్రంలో నంది విగ్రహం దగ్గర వినాయక నవరాత్రి మహొత్సవాల సందర్భంగా సోమవారం మజ్జిగ బీరయ్య కుమారుడు మజ్జిగ వెంకన్న మండప ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. పరిసర ప్రాంతల నుంచి భక్తులు పాల్గొని స్వామి వారి దర్శించుకుని, తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యవత పాల్గొన్నారు.

## చెరువుల పునరుద్ధరణ వేగంగా జరగాలి

క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించిన హైడ్రా కమిషనర్



**జై భీమ్ న్యూస్ హైదరాబాద్**

నగరంలోని చెరువుల పునరుద్ధరణ పనులు వేగంగా జరగాలని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్, అధికారులను ఆదేశించారు. మొదట విడత చేపట్లిన 6 చెరువుల పునరుద్ధరణ త్వరగా పూర్తి కావాలన్నారు. ఈ క్రమంలో ఇటీవల అంబర్‌పేటలోని బతుకమ్మకుంట, పాతబస్తీలోని బమృక్‌నుద్దౌలా చెరువులను సందర్శించిన హైడ్రా కమిషనర్ సోమవారం సున్నం చెరువును పరిశీలించారు. అలాగే నార్సింగ్ వద్ద సీఎస్ ఆర్ (సామాజిక బాధ్యత) లో భాగంగా తత్వ రియల్ ఎస్టేట్ సంస్థ చేపట్టిన ముష్కి చెరువును కూడా సందర్శించారు. సున్నం చెరువులో డెబ్రిస్‌ను తొలగించే పనులను పర్యవేక్షించారు. చెరువులోకి వరద నీరు నేరుగా చేరేందుకు వీలుగా వెంటనే ఇన్‌లెట్‌లను సిద్ధం చేయాలని ఆదేశించారు. చెరువు పై భాగంలోని ప్రాంతాల్లో వరద సాఫీగా కిందకు సాగడంలేదనే ఫిర్యాదుల నేపథ్యంలో చెరువు ఇన్‌లెట్ల పనుల ఆవశ్యకతను వివరించారు. అలాగే మురుగు కాలువ డైవర్షన్ పనులు కూడా పూర్తి కావాలన్నారు. ఈ వర్షాకాలంలోనే చెరువుల పునరుద్ధరణ జరగాలని సూచించారు.

**సీఎస్ ఆర్ నిధులు సద్వినియోగం కావాలి..**

సీఎస్ ఆర్ (సామాజిక బాధ్యత) కింద పలు సంస్థలు సమకూరుస్తున్న నిధులు పూర్తి స్థాయిలో సద్వినియోగం కావాలని హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ సూచించారు. నార్సింగ్, మణికొండ మున్సిపాలిటీలో సీఎస్ ఆర్ కింద అభివృద్ధి చెందుతున్న ముష్కి చెరువును పరిశీలించారు. ముష్కి చెరువు బండ్ పేరిట ఎఫ్.టి.ఎల్ ప్రాంతంలో పోసిన మట్టిని యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ఆదేశించిన హైడ్రా కమిషనర్ ఆ పనుల్లో జాప్యం జరగకుండా హైడ్రా మిషనరీని కూడా దించాలని అధికారులకు సూచించారు. చెరువును పూర్తి స్థాయిలో పునరుద్ధరించాలని స్థానికులు ఈ సందర్భంగా కమిషనర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. చెరువులో మురుగు నీరు కలవకుండా చూడాలని.. చెరువు బండ్‌పై భారీమొత్తంలో మొక్కలను నాటి.. గ్రీనరి లను అభివృద్ధి చేయాలన్నారు. పార్కును కూడా అభివృద్ధి చేస్తే ఇక్కడ అనేక నివాసప్రాంతాలవారికి ఎంతో వెసులుబాటుగా ఉంటుందని కమిషనర్‌ను కోరారు.

**ఉత్సవాలకు బతుకమ్మ కుంట సిద్ధం కావాలి..**

సెప్టెంబరు 21న బతుకమ్మ ఉత్సవాలు భారీయెత్తున జరగనున్న నేపథ్యంలో అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట పునరుద్ధరణ, సుందరీకరణ పనులు త్వరగా పూర్తి కావాలని సూచించారు. చెరువు చుట్టూ సుందరీకరణతో పాటు.. అందరూ కూర్చొని సేదదీరేవిధంగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. అలాగే పాతబస్తీలోని బమృక్‌నుద్దౌలా చెరువు పునరుద్ధరణ కూడా వేగం కావాలని సూచించారు. చెరువులోకి వర్షపు నీరు సాఫీగా సాగేందుకు ఇన్‌లెట్లను అభివృద్ధి చేయాలన్నారు. మొదటి విడతగా చేపట్టిన 6 చెరువులలో కూకట్‌పల్లి నల్లచెరువు, అంబర్‌పేటలోని బతుకమ్మ చెరువుల అభివృద్ధి దాదాపుగా పూర్తి అవ్వగా.. మిగతా చెరువులను కూడా ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయాలని సూచించారు.



## లాంచ్ గర్ల్స్ సంస్థతో పింగిలి మహిళా కళాశాల భాగస్వామ్యం

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**






అంతర్జాతీయ లాభాపేక్షలేని సంస్థ అయిన లాంచ్ గర్ల్స్, బాలికలకు ఆర్థిక అవకాశాలను అందిస్తుంది. సమగ్ర శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులను నైపుణ్యాలు, ఉపాధి వ్యవస్థాపకతతో సన్నద్ధం చేయడం ఈ భాగస్వామ్యం లక్ష్యం. ఈరోజు ఉదయం 11.30 నుండి మధ్యాహ్నం 1.30 వరకు మొదటి సంవత్సరం విద్యార్థినులకు ఓరియంటేషన్ కార్యక్రమము నిర్వహించారు. విద్యార్థినులను సన్నద్ధంగా ఉండేలా చూసుకోవడానికి అధ్యాపక సభ్యులకు 3 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని మహిళా సాధికారత విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి. అరుణ, టాస్క్ కోఆర్డినేటర్ పి.డి సుజాత, హెచ్.ఓ. డి. ఇంగ్లీష్ నేతృత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. చంద్రమౌళి గర్ల్ బాస్ మైండ్‌సెట్‌లు, నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా బాలికలను విజయవంతమైన భవిష్యత్తు కోసం సన్నద్ధం చేయడానికి మనస్తత్వాలు, నైపుణ్యాలతో సహా వ్యవస్థాపక సామర్థ్యాలను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించాలి అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
ప్రజావాణి కార్యక్రమానికి 179 వినతులు

**జై భీమ్ న్యూస్ హన్మకొండ**





ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాలులో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు ప్రజలు 179 వినతులను అందజేశారు. ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ను కోరగా ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడే ఉన్న జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వచ్చే ప్రజావాణి కార్యక్రమం నాటికి వినతులను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, పలు శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిగా 30 ఏళ్ల అనుభవం

**చంద్రబాబు రాజకీయ ప్రస్తానంలో ఎన్నో మైలురాళ్లు**
**హైటెక్ సిటీతో దశ మార్చిన రాజకీయ మేధావి**
**ఉమ్మడి ఏపిలో సరికొత్త రాజకీయాలకు శ్రీకారం**
**అభినందనలు కురిపిస్తున్న తెలుగు తమ్ముళ్లు**

**అమరావతి,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నేతగా చంద్రబాబు రికార్డు సృష్టించారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేతలు ఎందరో ఉన్నా, పాలనాపరంగా సంస్కరణలు, మార్పులు తీసుకుని వచ్చిన నేతగా చంద్రబాబు ముందుంటారు. దీర్ఘ కాలం రాజకీయాల్లో కొనసాగుతూ.. ముఖ్యమంత్రిగా కూడా రికార్డులు సృష్టించిన నేతగా ప్రస్తుత ఏపి సీఎం నారా చంద్రబాబు నాయుడు పేరు చెప్పుకోవాల్సిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం ఉన్న చంద్రబాబు.. ఇప్పుడు తన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిని చేరుకున్నారు. చంద్రబాబు ÷రిదటిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 30 ఏళ్లు పూర్తి చేసుకున్నారు.. ఆయన 1995 సెప్టెంబర్ 1వ తేదీన తొలిసారిగా ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సీఎంగా బాధ్యతలు స్వీకరించారు.. ఈ సుదీర్ఘ నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులను.. ఎత్తుపల్లాలను చూసిన ఆయన.. ఎన్నో ఆరోపణలు, విమర్శలకు కూడా ఎదుర్కొన్నారు.. అయితే పాలనాపరంగా కొత్త ఒరవడి సృష్టించారనే చెప్పాలి. తన రాజకీయ జీవితంలో మరో మైలు రాయిని చేరుకున్న సీఎం చంద్రబాబు నాయుడుకు టీడీపీ నేతలు తెలుగు నేల గర్వించే నాయకుడు అంటూ .. శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.. తెలుగు రాష్ట్రాల ప్రగతికి దార్శనికుడు.. యువతకు భవిష్యత్తు చూపిన మార్గదర్శి.. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్ళిన ఆద్యుడు.. పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు.. మన చంద్రబాబు నాయుడు అని అభినందిస్తున్నారు. తొలి సారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టి నేటికి 30 ఏళ్లు పూర్తయిన సందర్భంగా, ప్రజా సంకల్పమే శ్వాసగా, రాష్ట్ర ప్రగతినే లక్ష్యంగా పెట్టుకున్న విజనరీ నేతకు అభినందనలు అంటూ టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న అభినందనలు తెలిపారు. 30 సంవత్సరాల క్రితం చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా.. అభివృద్ధివైపు వేగంగా అడుగులు వేసే యుగం ప్రారంభమైంది. పాలనను సాంకేతికతతో సమకూర్చడం నుండి పెట్టుబడి మరియు ఉద్యోగాలను ఉత్ప్రేరకపరచడం వరకు, ఈ ప్రయాణం అవకాశాలను వాస్తవికతగా.. ఆకాంక్షలను మన్నికైన సంస్థలుగా మార్చడం గురించి. హైటెక్ సిటీ-, జీనోమ్ వ్యాలీ.. కొత్త సాంకేతిక గుర్తింపును శక్తివంతం చేయడం నుండి, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పట్టణీకరణను నిర్మించాలనే మన సంకల్పాన్ని సూచించే అమరావతి వరకు, ఆయన నాయకత్వం ఆవిష్కరణ, మౌలిక సదుపాయాల కల్పన.. జవాబుదారీతనం, స్థితిస్థాపక మౌలిక సదుపాయాల నిర్మాణం, డేటా ఆధారిత సేవలు, పౌరులు మరియు సంస్థలను ఒకే విధంగా శక్తివంతం చేసే వేదికలతో మిళితం చేసింది. పేదరిక నిర్మూలన పథకాలు మరియు రిజర్వేషన్ విధానాలను సృష్టించడం ద్వారా, చంద్రబాబు పదవీకాలం సామాజిక న్యాయం మరియు బలహీనుల సాధికారతలో గణనీయమైన మెరుగుదలతో గుర్తించబడిందని పేర్కొన్నారు లోకేష్.. తెలుగుదేశం పార్టీ.. 1994 ఎన్నికల్లో గ్రాండ్ విక్టరీ కొట్టిన తర్వాత ఎన్టీఆర్ స్థానంలో నారా చంద్రబాబు టీడీఎల్పీ నేతగా ఎన్నికయ్యారు. ఇక, సెప్టెంబర్ 1వ తేదీ 1995న తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీఎంగా బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లా నారావారిపల్లెలో ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన ఆయన.. విద్యార్థి దశ నుంచే రాజకీయాలవైపు అడుగులు వేశారు.. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన.. ఆ తర్వాత తెలుగు దేశం పార్టీలో చేరి.. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి.. దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థానానికి వెళ్లారు.. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే, పరిపాలనలో వినూత్న సంస్కరణలను ప్రారంభించిన చంద్రబాబు.. పీపుల్స్ గవర్నమెంట్, జన్మ భూమి, శ్రమదానం.. వంటి కార్యక్రమాలతో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రజలకు చేరువ చేశారు.. టెక్నాలజీ పట్ల తన దార్శనికతతో, హైదరాబాద్‌లో హైటెక్ సిటీ- నిర్మాణానికి పునాది పడేలా చేశారు.. ఇది ఐటీ- రంగంలో ఐక్య ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పటంలో నిలిపిందంటే అతిశయోక్తి కాదు.. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. జాతీయ స్థాయిలో కూడా కీలక భూమి పోషించారు చంద్రబాబు.. కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో, ఇద్దరు ప్రధానుల ఎంపికలో ఆయన కీలకంగా వ్యవహరించారు.. 2004 మరియు 2009 ఎన్నికలలో వరుస పరాజయాల తర్వాత, పదేళ్లపాటు- ప్రతిపక్ష నేతగా కొనసాగారు. ఆ సమయంలో, ప్రజా సమస్యలపై పోరాడటానికి మరియు పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకున్నారు.. పాదయాత్ర చేపట్టారు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత, 2014లో నవ్యాంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.. హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా 10 ఏళ్ల పాటు- అవకాశం ఉన్నా.. విజయవాడకు వెళ్లి. రాజధాని అమరావతి నిర్మాణాన్ని ప్రారంభించారు.. ఆ తర్వాత ఎన్నికల్లో ఆయన ఓటమి పాలై.. అమరావతి నిర్మాణం ఆగిపోగా.. ఇటీవలి ఎన్నికల్లో తిరుగులేని విజయాన్ని అందుకుంది టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి.. దీంతో, నాల్గోసారి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. మరోసారి అమరావతి నిర్మాణంపై దృష్టిసారించారు.. ఓవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి.. ప్రాజెక్టులు పూర్తి.. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు..

# రష్యా చమురుతో భారత్ వ్యాపారం

**పరోక్షంగా రష్యాకు భారత్ సహకారం**
**మరోమారు నోరుపారేసుకున్న నవారో**

**వాషింగ్టన్,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):**

అమెరికా రోజురోజుకూ భారతదేశంపై ఒత్తిడిని పెంచేందుకు ప్రయత్నిస్తోంది. ఒకపక్క రష్యా, చైనా వంటి దేశాలతో స్నేహం చేసేందుకు మోడీ చేస్తున్న ప్రయత్నాలు అమెరికాకు అస్సలు మింగుడు బడటం లేదు. భారత్ ఒక చిన్న ప్లేయర్ కాదని దానిని జాగ్రత్తగా డీల్ చేయాలంటూ చాలా మంది సూచిస్తున్నప్పటికీ అమెరికా అధికార వర్గాలు మాత్రం తమ ఆరోపణలను ముమ్మరం చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం వారం రోజుల్లో రెండోసారి యూఎస్ వైట్ హౌస్ ట్రేడ్ అడ్వైజర్ పీటర్ నవారో ఇండియాపై అటాక్ చేశారు. ఈసారి ఆయన భారత్ రష్యా నుంచి క్రూడ్ ఆయిల్ కొనుగోళ్లను 'బ్రాహ్మిన్స్ ప్రాఫిటరింగ్..' అంటూ సంచలన కామెంట్స్ చేశారు. భారతదేశంలోని ప్రజల ప్రయోజనాల కంటే ప్రభుత్వానికి సంపన్న వర్గాల లాభాలే ముఖ్యమయ్యాయి అంటూ నవారో సూటిగా మోడీ ప్రభుత్వాన్ని నింధించారు. రష్యా నుంచి తక్కువ రేటు-కు వస్తున్న క్రూడ్ ఆయిల్ కొంటున్న భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేటు- రిఫైనరీలు.. వాటిని శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్ సహా ఇతర పెట్రోలియం ఉత్పత్తులుగా మార్చు యూరప్, ఆఫ్రికా, ఆసియా మార్కెట్లకు అధిక ధరకు అమ్ముతూ పెద్ద లాభాలు పొందుతున్నారని పీటర్ నవారో పేర్కొన్నారు. దీనివల్ల భారతదేశంలోని సంపన్న కుటుంబాలు, ముఖ్యమైన బిజినెస్ ఫ్యామిలీలకు లాభపడుతున్నాయే తప్ప సగటు- భారతీయుడికి ఎలాంటి తగ్గింపు ప్రయోజనం దక్కటం లేదని నవారో అన్నారు. ఈ పద్ధతిలో ఇప్పటికే భారత సంపన్న వ్యాపార వర్గాలు దాదాపు 16 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలు లక్ష 36వేల కోట్ల రూపాయలకు పైగా లాభాలను తమ జేబులో వేసుకున్నాయని ఆరోపించారు. భారత్ రష్యా చమురు వ్యాపారానికి ఒక ప్రాసెసింగ్ కేంద్రంగా మారిందంటూ కామెంట్ చేశారు. దీనికి అర్థం రష్యా క్రూడాయిల్ ఇండియాలో రిఫైన్ చేయబడి ప్రపంచ వ్యాప్తంగా ఇతర దేశాలకు ఎగుమతి అవుతోందని.. దీని వల్ల పరోక్షంగా రష్యా ఆర్థికంగా యుద్ధం వల్ల దెబ్బతినకుండా అవసరమైన నిధులను సమకూర్చుకుంటోందని నవారో అభిప్రాయపడ్డారు. ఇండియా చేస్తున్న ఈ బిజినెస్ వల్ల రష్యా యుద్ధం మరింత కాలం కొనసాగించటానికి, తనను తాను ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి ఉపయోగపడుతోందన్నారు. ఈ చర్యలు అమెరికా, యూరోపియన్ దేశాలపై అదనపు భారాన్ని కలిగిస్తున్నాయని, తమ దేశంలోని ప్రజలు యుద్ధ భారాన్ని మోయాల్సి వస్తోందని చురకలు అంటించారు. ఈ క్రమంలో అమెరికా భారతదేశంపై 50 శాతం సుంకాలు విధించటం సరైనదేనని సమర్థించారు. అయితే నవారో లేదా అమెరికా ప్రభుత్వం రష్యా చమురు కొనుగోళ్లపై చేస్తున్న ఆరోపణలను భారత్ కూడీ తీవ్రంగానే తిప్పికొడుతోంది. మీకు భారత్ నుంచి ఇంధనం, రిఫైన్స్ ఉత్పత్తులు కొనటం ఇబ్బందిగా ఉంటే మానుకోమని యూరప్, అమెరికాకు సూటిగా చెప్పేశారు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రి ఎస్.జైశంకర్. ఇష్టం లేనప్పుడు వదిలేయచ్చుగా అంటూ యూఎస్, యూరప్ తీరుపై కామెంట్ చేశారు. అయితే భారతదేశంలోని రాజకీయ విశ్లేషకులు నవారో కామెంట్స్ తొందరపాటు- వ్యాఖ్యలంటూ ఖండిస్తున్నారు. ఈ పరిస్థితులు యూఎస్ భారత్ స్నేహబంధానికి బీటలు వారేలా చేస్తున్నాయని అంటున్నారు.

# వారు కోరినట్లే సిబిఐ విచారణ

**నిజాలు నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే**
**పిసిసి చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్**

**హైదరాబాద్,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):**

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమని టీపీసీసీ అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సిఎం కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ కెసిఆర్ కుటు-ంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# బిసి బిల్లుకు మండలి ఆమోదం

**బిఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్య ముగిసిన మండలి**

**హైదరాబాద్,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్) :**

తెలంగాణ శాసనమండలలో సోమవార బీఆర్ఎస్ సభ్యుల గందరగోళం నడుమ నాలుగు బిల్లులను మండలి ఆమోదించింది. ఆ తరవాత నిరవధికంగా వాయిదా పడింది. మొదటగా బీసీ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత పంచాయతీరాజ్ చట్టసవరణ, పురపాలక సంఘాల చట్టసవరణ, అల్లోపతిక్ ప్రైవేటు- వైద్య సంరక్షణ సంస్థల చట్టం రద్దు బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్యనే మండలిలో నాలుగు బిల్లులు ఆమోదం పొందాయి. అసెంబ్లీలోకాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శాసన మండలిలో బీఆర్ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు. చైర్మన్ పోడియం దగ్గర బీఆర్ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో శాసనమండలిలో కొంత గందరగోళ వాతావరణం నెలకొంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక పేపర్లు చింపి మండలి చైర్మన్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి సీబీఐ వద్దు.. రేవంత్‌కు సీబీఐ ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి.. బీఆర్ఎస్ ఎమ్మెల్సీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడియం వద్ద నిరసన వ్యక్తం చేయొద్దని.. వారికి కేటాయించిన స్థానాల్లోనే నిరసన వ్యక్తం చేయాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసనలతో శాసనమండలి నిరవధికంగా వాయిదా పడింది. శాసనమండలిలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ సభ్యులపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జై తెలంగాణ నినాదాలు చేసే అర్హత బీఆర్ఎస్‌కు లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారతీయ రాష్ట్ర సమితిగా మార్చినప్పుడే తెలంగాణతో టీఆర్ఎస్ బంధం తెగిపోయిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రజలను అడుగడుగునా మోసం చేసిన టీఆర్ఎస్‌కు తెలంగాణ మాట పలికే అర్హత కోల్పోయిందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు.

# అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

**విపత్తు కారణంగా 622 మంది మృత్యువాత**
**మరో 1500 మంది వరకు క్షతగాత్రులు**

**కాబూల్,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):**

అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోదైంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు- ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు- తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు- వెల్లడైంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు- అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు- సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్హారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు-ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాలై ఇక్కట్లు- ఎదుర్కొంటు-న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మానుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు-ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సమీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు- పేర్కొన్నారు.

## బిసి బిల్లుకు ఆమోదం తెలపండి

**గవర్నర్‌ను కోరిన అఖిలపక్షం నేతలు**
**బిసిబిల్లు అసెంబ్లీ ఆమోదంపై గవర్నర్‌కు వివరణ**

**హైదరాబాద్,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు, ఎమ్మెల్యేలు సోమవారం రాజ్ భవన్‌లో కలిశారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు ఆమోదం కోసం వినతి పత్రం ఇచ్చారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లుపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మహేష్ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద, సీపీఐ నారాయణ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కలిశారు. గర్నవర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీకి బీజేపీ నేతలు ఎవరూ హాజరుకాలేదు.అంతకుముందు మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ ఫ్యూడలిస్ట్ పార్టీ అని విమర్శించారు. బీసీల అంశం చర్చకు వస్తే ఇలా అడ్డుపడటం సరికాదని చెప్పుకొచ్చారు. సమాజం గమనిస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌కి బీసీల పట్ల ఉన్న గౌరవం, వైఖరి స్పష్టం అవుతోందని చెప్పుకొచ్చారు. 42శాతం రిజర్వేషన్లను అడ్డుకోవద్దని సూచించారు మంత్రి పొన్నం ప్రభాకర్. కులగణన సర్వేలో కూడా బీఆర్ఎస్ నేతలు ఎందుకు పాల్గొనలేదని ప్రశ్నించారు. కడుపులో కత్తులు పెట్టుకొని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లకు బీఆర్ఎస్ మద్దతు తెలపాలని కోరారు. బీసీ బిల్లు అడ్డుకోవడం ఏం పద్ధతని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీకి బీసీ రిజర్వేషన్‌లు ఇష్టం లేకపోవచ్చని చెప్పుకొచ్చారు. బీసీ రిజర్వేషన్‌లను అడ్డుకునే కుట్ర దౌర్భాగ్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై ఏకగ్రీవ తీర్మానం చేయడం మంచి పరిణామమని సీపీఐ నేత నారాయణ అన్నారు. మరోవైపు సభలో కాళేశ్వరంపై చర్చ జరుగుతుంటే పదేళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించిన కేసీఆర్ అసెంబ్లీకి గైర్హాజరు కావడంపై ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యంపై గౌరవం ఉంటే కేసీఆర్ తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అన్నమయ్య ప్రాజెక్టును అనాథగా మిగిల్చారు

కడప,సెప్టెంబర్1(జై భీమ్ న్యూస్): గత వైకాపా, నేటి కూటమి ప్రభుత్వాలు కలిసి అన్నమయ్య ప్రాజెక్టును 'అనాథ ప్రాజెక్టు'గా మార్చాయని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు దాటినా పునర్‌నిర్మాణానికి దిక్కులేదన్నారు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదని మండిపడ్డారు. ఐదు గ్రామాలు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. గత సీఎం జగన్ రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావుడి తప్పా ప్రాజెక్టును కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో మూడేళ్లు గడిపారే తప్ప తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు దక్కలేదు. ఇసుక మాఫియాతో ప్రాజెక్టుకు గండి పడితే అసెంబ్లీ వేదికగా హైలెవల్ కమిటీని ఏర్పాటు- చేస్తాం, దర్యాప్తు కొనసాగిస్తామని కాలయాపన తప్ప జగన్ చేసింది ఏమీలేదు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ప్రాజెక్టు కడతామని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. రాజంపేటకు రెండు సార్లు వచ్చిపోయినా ప్రాజెక్టు పనులకు మోక్షం లేదు. రూ.340 కోట్లతో మరమ్మతులు అని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్టు నిర్మాణంపై దిశా నిర్దేశర లేకపోవడం శోచనీయం. అన్నమయ్య కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలి. సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి. కాంగ్రెస్ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల అన్నారు. కడప పర్యటనకు వచ్చిన ఏపీసీసీ చీఫ్ షర్మిలను చూసేందుకు ఓ దివ్యాంగుడు కర్నూలు నుంచి వచ్చాడు. ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేశాడు. ఆ ఫొటోను షర్మిల సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అభిమానానికి అంగవైకల్యం అడ్డు కాదని తమ్ముడు సంజీవ్‌ను చూస్తే

# ఇక ఏడాదికో సినిమా చేస్తా

### ఘాటీపై రానాతో ఇంటర్వ్యూలో అనుష్క

ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పించగలిగిన అనుష్క ఇప్పుడు 'ఘాటీ-' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు. ఆంధ్రా- ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ-' నిలుస్తుంది. ఇందులోని వయోలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'షీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుందని చెప్పారు. ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోందని రానా అడగ్గా దానికి స్వీటీ- నవ్వుతూ బదులిచ్చారు. మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. మా ఇళ్లలో జరిగే పెళ్లిలకు కూడా వెళ్లడం లేదు. అందరూ ఎప్పుడు కనిపిస్తావ్ అని అడుగుతున్నారు. త్వరలోనే కనిపిస్తానని చెప్పారు. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పుడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీ-వలే చెప్పిన విషయం తెలిసిందే.




# ఘాటిలో అనుష్కది ఘాటైన పాత్ర

### చిత్ర ప్రమోషన్‌లో దర్శకుడు క్రిష్

అనుష్క చాలా స్వీట్ అని అందరికీ తెలుసు. కానీ, ఆమె ఈ 'ఘాటి'లో చాలా ఘాటుగా ఉంటుందని దర్శకుడు క్రిష్ అన్నారు. 'కొన్ని కథలు చాలా సహజంగా.. పచ్చిగా.. పేలడానికి సిద్ధంగా ఉన్నట్లు- ఉంటాయి. ఈ 'ఘాటి' అలాంటి కథే. ఇందులో అనుష్క నట విశ్వరూపాన్ని చూస్తారని దర్శకుడు క్రిష్ జాగర్లమూడి అన్నారు. ఆయన దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రధారిగా నటించిన ఈ సినిమాని రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి సంయుక్తంగా నిర్మించారు. విక్రమ్ ప్రభు, జగపతిబాబు, చైతన్య రావు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈనెల 5న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి మాట్లాడుతూ.. 'తూర్పు కనుమలు.. అందులోని పర్వత శ్రేణులు.. అక్కడున్న తీవ్రమైన భావోద్వేగాలు.. చాలా గట్టి మనుషులు.. గొప్ప మనస్తత్వాలు.. ఇవన్నీ కలగలిపి ఓ మంచి కథ చెప్పడానికి ఈ సినిమాతో నాకు అవకాశం దొరికింది. ఈ ప్రపంచాన్ని నాకు తొలుత పరిచయం చేసింది రచయిత డా.చింతకింద శ్రీనివాసరావు. ఆ తర్వాత దీంట్లో శీలావతి లాంటి బలమైన పాత్ర దొరికింది. దాన్ని అనుష్క పోషించింది. ఆమె గతంలో నా 'వేదం' చిత్రంలో సరోజ పాత్రలో నటించారు. స్వీటీ ఈ కథ విన్న వెంటనే 'ఇది గొప్ప అడ్వెంచరస్ సినిమా.. చాలా సవాళ్లతో కూడుకుని ఉంటుంది.. కచ్చితంగా చేద్దామని చెప్పింది. ఇప్పటి దాకా ఆమె చేసిన సినిమాల్లో అత్యుత్తమ నటన కనబర్చిన పాత్రిదే. థియేటర్లలో ఈ చిత్రం చూశాక ప్రేక్షకులూ ఇదే మాట చెప్తారు. గంజాయి నిర్మూలనకు రెండు తెలుగు ప్రభుత్వాలు గట్టిగా కృషి చేస్తున్నాయి. ఉక్కుపాదం మోపుతున్నాయి. ఆ ప్రయత్నాలకు మా ఈ చిత్రం కూడా ఓ ఊతమవుతుందని నమ్ముతున్నాం అన్నారు. సినిమా కూడా అంతే సందేశాత్మకంగా ఉంటుంది. దీన్ని పూర్తిగా రియల్ లొకేషన్స్‌లో చిత్రీకరించారు. ఈ చిత్ర ప్రయాణాన్ని నేనెంతో ఆస్వాదించా. దీంట్లో నేను పోలీసు పాత్రలో కనిపిస్తానని నటుడు జగపతిబాబు అన్నారు.






# విమెన్ పవర్‌ను పురుషులే గుర్తిస్తారు

### తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు

సినీ ఇండస్ట్రీలో గ్లామర్ రోల్స్ నుంచి వైవిధ్యమైన పాత్రల వరకు తనదైన ముద్ర వేసుకున్న నటి తమన్నా భాటియా. ఇటీవల ఒక కార్యక్రమంలో ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. సాధారణంగా మహిళలు తమ శక్తిని తాము గుర్తించకపోవచ్చని, కానీ జీవితంలో ఉన్న అద్భుతమైన పురుషుడు దాన్ని ప్రతిబింబంగా చూపిస్తారని ఆమె భావన వ్యక్తం చేసింది. తన జీవితంలో అలాంటి వ్యక్తులు ఉన్నారని ఆమె చెప్పిన తీరు, స్పష్టంగా నటుడు విజయ్ వర్మ గురించి అని అభిమానులు భావిస్తున్నారు. విజయ్ వర్మ తన జీవితంలోకి వచ్చాక తమన్నా నిజంగానే ఆత్మవిశ్వాసంతో, ఆనందంగా కనిపించింది. అయితే తర్వాత వారి కెరీర్ ప్రెజర్ కారణంగా విభేదాలు వచ్చి విడిపోయారనే వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఈ జంట ఒకరిపై ఒకరు నెగెటివ్‌గా మాట్లాడకుండా, పరస్పర గౌరవంతో సంబంధాన్ని ముగించుకోవడం అందరినీ ఆకట్టుకుంది. తమన్నా వ్యాఖ్యల్లో అర్థం చేసుకునే స్వభావం ఇప్పుడు మహిళలకు ఒక ప్రేరణ గా మారుతోంది. సాధారణంగా బ్రేకప్‌ల తర్వాత, మీడియా ఎదుట ఏ జంట అయిన అగౌరవంగా మాట్లాడతారు.. కానీ తమన్నా తన భావాలను చెప్పిన తీరు మెచ్చుకోదగినయి. మొత్తానికి, ఈ వ్యాఖ్యలు తమన్నా వ్యక్తిత్వాన్ని మాత్రమే కాకుండా, ఆమె లోని మ్యాచ్యూరిటీ- ని కూడా హైలైట్ చేశాయి.

# శ్రీదేవి చాల్‌బాజ్ రీమేక్‌పై వార్తలు

### జాన్వీ కపూర్‌తో తీసే ఆలోచనలు

శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటుంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు- తెలుస్తోంది. జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు- బాలీవుడ్ మీడియా పేర్కొంది. ఈ రీమేక్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడించనున్నారట. గతంలో ఈ సినిమాను 'చాల్‌బాజ్ ఇన్ లండన్' పేరుతో రీమేక్ చేయాలని భావించారు. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు- పోస్టర్లు కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఇప్పుడు జాన్వీ నటించనున్నట్లు వార్తలు రావడంతో మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'చాల్‌బాజ్'లో శ్రీదేవి ద్విపాత్రాభినయంలో కనిపించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు జాన్వీ కూడా అలానే కనిపిస్తారా లేదంటే రీమేక్ కథలో మార్పులు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ- వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీ-వలే 'పరమ్ సుందరి'తో పలకరించారు. త్వరలోనే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది. దీనితో పాటు- తెలుగులో 'పెద్ది'లో నటిస్తున్నారు.



# ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో డ్రాగన్

### హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ ఫిక్స్

జూనియర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం స్పీడ్ గా జరుపుకుంటోంది. అయితే ఇందులో ఎవరు హీరోయిన్ అనే ప్రశ్న అందరిలోనూ ఉంది. ఈ మధ్య ఓ పేరు బాగా వినిపిస్తోంది. కానీ ఆమెనే తీసుకుంటున్నారా లేదా అనేది ఒక సస్పెన్స్. దానికి నిర్మాత క్లారిటీ- ఇచ్చేశాడు. ప్రస్తుతం తమిళ హీరో శివకార్తికేయన్ హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా వస్తున్న మూవీ మదరాసి. సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఈవెంట్ ను తాజాగా హైదరాబాద్ లో నిర్వహించారు. ఇందులో ప్రొడ్యూసర్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణి వసంత్ హీరోయిన్ అంటే ఆమె గురించి తాను ఎంక్వయిరీ చేసినట్టు- తెలిపాడు. ఆమె గురించి తనకు షాకింగ్ విషయాలు తెలిశాయన్నాడు. రుక్మిణి వసంత్ ఇప్పుడు మామూలు హీరోయిన్ కాదు. ఆమె చేతిలో వరుసగా పెద్ద సినిమాలే ఉన్నాయి. కాంతార-2 సినిమాలో ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. ఆ తర్వాత టాక్సిక్ లో కనిపించబోతోంది. అలాగే ఎన్టీఆర్ సినిమాలోన ఆమెనే హీరోయిన్ గా చేస్తోంది. ఈ మూవీ తర్వాత ఫుల్ బిజీగా గడపబోతోంది అంటూ తెలిపాడు. దీన్ని బట్టి ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాలో కచ్చితంగా రుక్మిణి వసంత్ ను ఫిక్స్ చేశారని తేలిపోయింది. ఆమె పేరు చాలా కాలంగా వినిపిస్తోంది. కానీ మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. ఇప్పుడు నిర్మాత స్వయంగా చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చేసింది. దీనిపై త్వరలోనే అఫీషియల్ ప్రకటన కూడా రాబోతోందంట. రుక్మిణి వసంత్ ప్రస్తుతం సౌత్ లో పెద్ద సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది. ఆమె ఎన్టీఆర్ సరసన సూపర్ గా సెట్ అవుతుందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

